## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:187 | శనివారం జనవరి 31, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## హార్వర్డ్ వర్సిటీలో సిఎం రేవంత్ శిక్షణ



### వారం రోజుల సర్టిఫికెట్ కోర్సు పూర్తి

హైదరాబాద్,జనవరి 30(ఆర్ఎన్ఎ): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలో ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ యూనివర్సిటీలోని కెన్నెడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌లోఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. లీడర్ షిప్ అనే కోర్సును పూర్తిచేసి సంబంధిత ధ్రువీకరణ పత్రాన్ని పొందారు. జనవరి 25న ఈ కోర్సు ప్రారంభమవగా జనవరి 30 వరకు అంటే వారం రోజుల పాటు నిర్వహించారు. ఈ కోర్సులో సీఎం రేవంత్‌తో పాటు 62 మంది కోహోర్ట్ విద్యార్థులు కూడా పాల్గొన్నారు. దాదాపు 20కి పైగా దేశాల నుంచి ప్రతినిధులు ఇందులో భాగస్వాములయ్యారు. అమెరికాలోని కేంబ్రిడ్జ్‌లో మైనస్ 24 డిగ్రీల తీవ్ర చలిలోనూ రేవంత్ రెడ్డి ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తరగతులకు హాజరయ్యారు. కేస్ స్టడీలు, గ్రూప్ డిస్కషన్లు, కన్సల్టేటివ్ వర్క్‌లతో కూడిన ఇంటెన్సివ్ ప్రోగ్రామ్‌లో భాగంగా అధికారం, నాయకత్వం, సంఘర్షణలు, అనిశ్చితి వంటి అంశాలపై శిక్షణ పొందారు. ప్రోగ్రామ్ ముగిసిన సందర్భంగా హార్వర్డ్ అధ్యాపకులు రేవంత్ రెడ్డితో పాటు మిగిలిన 62 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అయితే భారతదేశ చరిత్రలో అధికారంలో ఉండగానే హార్వర్డ్ నుంచి ఈ రకమైన సర్టిఫికెట్ పొందిన తొలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి రికార్డ్ సృష్టించారు.




## ఆర్థికమంత్రిగా నిర్మలమ్మ రికార్డు

### వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ సమర్పణ

### అత్యధికసార్లు ప్రవేశ పెట్టిన మహిళా మంత్రిగా ఘనత



నిర్మలా సీతారామన్ ఆర్థికమంత్రిగా చరిత్ర సృష్టించేందుకు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 1న ఆమె పార్లమెంటులో బడ్జెడెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ వరుసగా ప్రవేశపెట్టనున్న 9వ బడ్జెట్ ఇది. పార్లమెంటులో 9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన రికార్డు మాజీ మంత్రి పి.చిదంబరం సొంతం. 1996లో అప్పటి ప్రధాని హెచ్‌డీ దేవగౌడ సారథ్యంలో మంత్రి చిదంబరం తొలిసారిగా బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఆ తరువాత 1997లో రెండోసారి, 2004–08 మధ్య కాలంలో వరుసగా ఐదు సార్లు, 2013, 2014ల్లో మరో రెండు సార్లు ఆయన బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇక లోక్‌సభలో అత్యంత సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం చేసిన మంత్రిగా నిర్మలా సీతారామన్ ఇప్పటికే అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. భారత్‌కు సంబంధించిన తొలి బడ్జెట్‌ను 1860లో అప్పటి ఆర్థిక మంత్రి జేమ్స్ విల్సన్ ప్రవేశపెట్టారు. భారత మండలి సభ్యుడిగా ఆయన ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు. 1857 సిపాయి తిరుగుబాటు అనంతరం,

పేజి 2లో ▶

## ఆటిజం చికిత్సలో స్టెమ్‌సెల్స్ థెరపీ వాడొద్దు!: సుప్రీంకోర్టు



2లో

ఆటిజం క్లినికల్ చికిత్సకు సంబంధించి సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దీని చికిత్సలో మూలకణ థెరపీ ని ఉపయోగించడం అనైతికమని, దీన్ని కొనసాగించడం ఉల్లంఘనే అవుతుందని పేర్కొంది. ఆమోదిత, వైద్య పర్యవేక్షణలో చేసే క్లినికల్ ట్రయల్స్ (జశ్రీఱఅఱషaశ్రీ ్‌తీఱaశ్రీం) కోసం మాత్రమే ఈ థెరపీని అనుమతించాలని స్పష్టం చేసింది.స్టెమ్ సెల్స్ థెరపీతో ఆటిజం నయమవుతుందని విపరీతంగా ప్రచారం జరుగుతోందని పేర్కొంటూ ముంబయికి చెందిన ఓ స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా ఈ చికిత్స ప్రభావంతమైందని నిరూపించేందుకు తగిన శాస్త్రీయ

## ప్రభుత్వం చేసే మంచిని చేరవేయండి

### దుష్ప్రచారాలను అంతే స్థాయిలో తిప్పికొట్టండి

### పార్టీ శ్రేణులకు లోకేశ్ పిలుపు



ప్రభుత్వం చేస్తున్న ప్రతి మంచి పనినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు.టీడీపీ 11వ బ్యాచ్ క్యాడర్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న నేతలకు ముఖ్యమైన సూచనలు చేశారు. ఎన్ని ఇబ్బందులు, కష్టాలు ఎదురైనా ఓర్పుతో, ఐక్యంగా దుష్ప్రచారాలను ఎదుర్కోవాలని సూచించారు. అభివృద్ధిపైనే కాదు, దుష్ప్రచారాల రాజకీయాన్ని కూడా ఎదుర్కోవాలని చెప్పారు. 2014 –19 మధ్య టీడీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసినా.. వాటిని ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడంలో వెనుకబడ్డామని, అదే ఓటమికి ప్రధాన కారణమని ఆయన విశ్లేషించారు. డోర్ టూ డోర్ క్యాంపెయిన్‌లతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. కూటమి నాయకుల మధ్య సఖ్యత చాలా ముఖ్యమని లోకేశ్ పేర్కొన్నారు. కూటమిని చీల్చేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నా,
కూటమిని విడదీయడం ఎవరి తరం కాదని స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో కూటమి నేతలందరినీ కలుపుకొని కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ నేతలు ఎవరూ అలగవద్దని... సమస్యలను కూర్చొని చర్చించుకుందామని సూచించారు. పేజి 2లో ▶

## కేసీఆర్‌కు మరో నోటీసు ఇవ్వాలని సిట్ నిర్ణయం

హైదరాబాద్: సంచలనం సృష్టించిన ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. విచారణకు హాజరు కావాలని మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్ 160 సీఆర్పీసీ కింద మరోసారి నోటీస్ ఇవ్వాలని సిట్ నిర్ణయించింది. ఎల్లుండి మధ్యాహ్నం 3గంటలకు నందినగర్‌లోని నివాసంలో విచారణ చేయనున్నట్లు సమాచారం.విచారణకు రావాలని గురువారమే సిట్ నోటీసు ఇవ్వగా.. కేసీఆర్ వెంటనే స్పందించారు. మున్సిపల్ ఎన్నికల్లో తలమునకలై ఉన్నందున మరో తేదీ ఇవ్వాలని కోరారు. అందుకు సిట్ సుముఖత వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఇవాళ రెండో విడత నోటీసు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసింది. తనను ఎర్రవల్లిలోనే విచారించాలన్న కేసీఆర్ విజ్ఞప్తిని సిట్ తిరస్కరించింది. కేసీఆర్ విజ్ఞప్తిపై సిట్ అధికారులు న్యాయసలహా తీసుకున్నారు. నందినగర్‌లోని ఆయన నివాసంలోనే విచారించాలని సిట్ అధికారులు నిర్ణయించినట్లు సమాచారం.



## జంతువుల కొవ్వులు లేవని ఎక్కడా నిర్ధరణ కాలేదు: తితిదే ఛైర్మన్ బీఆర్‌నాయుడు



తిరుమల: గత ప్రభుత్వ హయాంలో శ్రీవారి లడ్డూల తయారీలో ప్రాణాలు తీసే రసాయనాలు వాడారని, కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేశారని తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. నెయ్యిలో నూటికి నూరు శాతం కల్తీ జరిగిందన్నారు. నివేదికలో జంతువుల కొవ్వులు లేవని ఎక్కడా నిర్ధరణ కాలేదని చెప్పారు.

పేజి 2లో ▶

## ఐపిఎస్ అధికారిపై ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు

**క్షమాపణలు చెప్పాలని అధికారుల సంఘం డిమాండ్**

**బేషరతుగా క్షమాపణలు చెప్పిన కౌశిక్ రెడ్డి**




2లో

## 4 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి

**80శాతం స్థానికులకే ఉద్యోగాలు**

**జేఎన్‌టీయూలో విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి**



2లో

## నదీ జలాల వివాదాలపై కేంద్ర జలశక్తిశాఖ సమావేశం

దిల్లీ: తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదాలపై ఏర్పాటైన కమిటీ.. కేంద్ర జలసంఘం కార్యాలయంలో సమావేశమైంది. నీటి వివాదాలపై ఈనెల 2న కేంద్ర జలశక్తిశాఖ కమిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. జలసంఘం ఛైర్మన్? అధ్యక్షతన జరుగుతున్న సమావేశానికి సీడబ్ల్యూసీ అధికారులు, కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ, ఎన్‌డబ్ల్యూడీఏ ఛైర్మన్లు, కేంద్ర జలసంఘం చీఫ్ ఇంజినీర్, తెలుగు రాష్ట్రాల అధికారులు హాజరయ్యారు. నీటి పంపకాలు, సమస్యలు, వివాదాలపై అధికారుల కమిటీ తొలిసారి భేటీ అయ్యింది.



# 10 వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన బింగి నరేష్



**జన సముద్రం న్యూస్ :**
భువనగిరి మున్సిపాలిటీ హౌసింగ్ బోర్డ్ కాలనీ 10వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బింగి నరేష్. కాంగ్రెస్ పార్టీ నాయకులతో పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులతో ర్యాలీ చేసుకుంటూ నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ఆశీర్వాదంతో మీ ముందుకు వస్తున్న కాంగ్రెస్ పార్టీ పదో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గా వార్డు ప్రజలు ఓటు వేసి గెలిపించాలని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని
,అదే మమకారంతో ప్రజల్లో నిత్యం తిరుగుతూ, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను, స్ట్రీట్ లైట్లు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానాని.అవకాశం ఇవ్వాలని కోరుతున్నా వార్డు ప్రజల మీ ఆశీర్వాదంతో మీ ముందుకు వస్తున్న.నా మీద నమ్మకంతో ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని మనవి. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ , దాన కొండ రాములు వనిత మమ్మద్ ఇలియాస్ క్రాంతి రెడ్డి వార్డు అధ్యక్షులు మొహమ్మద్ అమానతుల్లా, రత్నం రాజశేఖర్, పద్మశాలి సంఘం అధ్యక్షులు బింగి బిక్షపతి ,బింగి సురేష్, కవిత, శ్రీలత బాలేశ్వర్, ఆదినారాయణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులను మభ్యపెట్టి చోరీకి పాల్పడే అంతర్రాష్ట్ర దొంగలు అరెస్ట్?



తిరుమల: తిరుమలలో భక్తులను మాటలతో మభ్యపెట్టి చోరీలకు పాల్పడే ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను తిరుమల టూటౌన్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసినట్లు సీఐ శ్రీరాముడు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లాకు చెందిన కొండ బాలకృష్ణ అలియాస్ రమేష్, హనుమకొండ జిల్లాకు చెందిన మండ నవీన్ ముఠాగా ఏర్పడ్డారు. వీరు ఈనెల 28న కర్ణాటకకు చెందిన శివకుమార్‌తో పీఏసీ-5 వద్ద, తెలంగాణకు చెందిన మరో భక్తుడితో ఈనెల 29వ తేదీన కల్యాణకట్ట షెడ్ల పరిసర ప్రాంతాల్లో పరిచయం ఏర్పరచుకున్నారు. వారి లగేజీ బ్యాగులను మాయమాటలతో స్వాధీనం చేసుకుని అందులోని నగదు, వస్తువులు చోరీ చేశారు. దీనిపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన టూటౌన్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితులను రాంభగీచా కార్ పార్కింగ్ వద్ద పోలీసులు అరెస్ట్ చేసి.. సెల్‌ఫోన్, రూ.45 నగదు స్వాధీనం చేసుకున్నారు.

## దగదర్తి ఎఫ్ఏసీ తహసీల్దారుపై అనిశా పంజా..

## రూ.కోట్లలో ఆస్తుల గుర్తింపు

నెల్లూరు(నేర విభాగం): పాలకృష్ణ.. దగదర్తి డిప్యూటీ తహసీల్దారు.. తహసీల్దారుగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తూ రూ.కోట్లు కూడబెట్టారు. ఆస్తులు సంపాదించడమే పనిగా పెట్టుకున్నారు. ఇంటినే కార్యాలయంగా మార్చుకున్నారు. ప్రతి దస్త్రానికి ఒక ధర నిర్ణయించి భారీస్థాయిలో సమకూర్చుకున్నారు. ఈ నేపథ్యంలో అనిశా దృష్టి సారించి శుక్రవారం ఏక కాలంలో ఆయన ఇంటితో పాటు స్నేహితుల ఇళ్లల్లో సోదాలు చేశారు.
సోదాల్లో భారీగా ఆస్తులు..
ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించినట్లు అనిశా సోదాల్లో వెలుగులోకి వచ్చింది. నెల్లూరు అనిశా ఇన్‌ఛార్జి డీఎస్పీ రామకృష్ణుడు పర్యవేక్షణలో బృందాలు ఉదయం ఆరు గంటల నుంచి నెల్లూరు తెలుగు గంగ కాలనీ సమీపంలోని విజయలక్ష్మీ నగర్‌లోని పాలకృష్ణ ఇంటితో పాటు స్నేహితులు ఇళ్లు, బుచ్చిరెడ్డిపాలెంలోని అతని సోదరుడు, దగదర్తిలోని తహసీల్దారు కార్యాలయాల్లో సోదాలు చేపట్టారు. నెల్లూరు తెలుగు గంగ సమీపంలో 33.24 అంకణాల్లోని జీ౦3 స్కూలు భవనం, చేజర్ల మండలంలో 5.59 ఎకరాల వ్యవసాయ భూమి, పొదలకూరు మండలం తోడేరు గ్రామంలో 31.48 చదరపు గజాల ఇంటి స్థలం, ఒక స్కూలు వ్యాన్, ద్విచక్ర వాహనం, ఇంట్లో రూ.లక్ష నగదు, 395.36 గ్రాముల బంగారు ఆభరణాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. దగదర్తి భూముల వ్యవహారంలో పలు ఆరోపణలు ఉండటంతో ఆ దిశగా అధికారులు విచారిస్తున్నారు.

# ఆటిజం చికిత్సలో స్టెమ్‌సెల్స్ థెరపీ వాడొద్దు!: సుప్రీంకోర్టు

మొదటి పేజీ తరువాయి
థెరపీల్లో ఉపయోగించే స్టెమ్ సెల్స్‌ను డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం 1940లో 'డ్రగ్స్'గా పేర్కొన్నంత మాత్రాన చికిత్సలో దీన్ని ఉపయోగించలేమని పేర్కొంది.
రోగులు, సంరక్షకులు చికిత్స ప్రయోజనాలు ఆశిస్తుంటారని.. ఇటువంటి నేపథ్యంలో దీన్ని ఉపయోగించడం అనైతికం, వైద్య నిబంధనల ఉల్లంఘనే అవుతుందని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఇప్పటికే ఈ తరహా చికిత్స తీసుకుంటున్న రోగులకు విషయానికొస్తే.. వాణిజ్య ప్రయత్నంగా వీటిని కొనసాగించలేమని స్పష్టం చేసింది. అయితే, వీరిని క్లినికల్ ట్రయల్స్ చేస్తున్న కేంద్రాలకు తరలించేంత వరకు ఎయిమ్స్ అధికారులతో సంప్రదించి ఉత్తమ పరిష్కార మార్గాలు చూపాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖను ఆదేశించింది.

# ఆర్థికమంత్రిగా నిర్మలమ్మ రికార్డు

మొదటి పేజీ తరువాయి
భారత ఆర్థిక వ్యవస్థలో సంస్కరణల పేరిట వలసపాలకులు ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు. ఇక స్వాతంత్ర్యానంతరం, 1947 నవంబర్ 26న భారత దేశ ఆర్థిక మంత్రి ఆర్‌కే షణ్ముఖం చెట్టి తొలి బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అత్యధిక సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రికార్డును మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ సొంతం చేసుకున్నారు. మొత్తం 10 బడ్జెట్‌లను ఆయన పార్లమెంటు ముందుకు తెచ్చారు. 1959-64 మధ్యకాలంలో ఆర్థిక మంత్రిగా ఆరు సార్లు, ఆ తరువాత 1967-1969 మధ్య మరో నాలుగు సార్లు ప్రవేశపెట్టారు. ఇక ప్రణబ్ ముఖర్జీ కూడా వివిధ సందర్భాల్లో మొత్తం 8 బడ్జెట్‌లను ప్రవేశపెట్టారు. 1982-84 మధ్యకాలంలో వరుసగా మూడు సార్లు, ఆ తరువాత 2009-12 మధ్య వరుసగా ఐదు సార్లు బడ్జెట్‌ను తీసుకొచ్చారు. ఇక మాజీ ప్రధాని మన్మోహన్
సింగ్ వరుసగా ఐదు సార్లు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.
ఇప్పుడు తొమ్మిదోసారి నిర్మలమ్మ బడ్జెట్‌తో ముందుకు రానున్నరు. ఈ మూడేళ్లు ఆమె ఆర్థికమంత్రిగా
కొనసాగితే రికార్డు సృష్టించడం ఖాయం.

## భవిష్యత్ భారత్ ఎలా ఉంటుందో.. విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి: సీఎం చంద్రబాబు



కుప్పం పట్టణం: భవిష్యత్ భారతదేశం ఎలా ఉండబోతోందనే అంశంపై విద్యార్థులు కూడా అవగాహన పెంచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. చిత్తూరు జిల్లా గుడుపల్లి మండలంలో అగస్త్య విద్యాచల్ అకాడమీ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన టీచర్ల ట్రైనింగ్ సెంటర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. రూ.3 కోట్ల వ్యయంతో 11 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఏడాదికి 5 వేల మంది టీచర్లు, స్కూల్ లీడర్లను తీర్చిదిద్దేలా శిక్షణ ఇవ్వనున్నట్టు ఆగస్త్య విద్యాచల్ అకాడమీ ప్రతినిధులు తెలిపారు. అనంతరం అకాడమీ ప్రాగంణంలోనే లెర్నర్స్ అకామిడేషన్ ఫెసిలిటీ సెంటర్‌కు చంద్రబాబు శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా ఆగస్త్య అకాడమీ ఆడిటోరియంలో విద్యార్థులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. "ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిణామాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలి. అలా అందిపుచ్చుకోవడం వల్లే ఐటీ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వాళ్లు విస్తరించారు. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశాను.. ఇప్పుడు ఏఐ గురించి అందరూ ఆలోచన చేయాలని చెబుతున్నా. విద్యార్థులు ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలి.. భవిష్యత్ మనదే. రాబోయే రోజుల్లో మరిన్ని కొత్త ఆవిష్కరణలు వస్తాయి. కొత్త ఆవిష్కరణలకు, స్టార్టప్ కంపెనీలకు అవకాశాలు దక్కేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పెట్టాం. డ్రోన్, స్పేస్ సిటీ వంటి వాటితో ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు.. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను గమనించాలి. విద్యుత్ రంగంలో మార్పులు వస్తున్నాయి.. అందుకే విద్యుత్ కొనుగోలు ఛార్జీలు తగ్గించగలిగాం. టెక్నాలజీ అందిపుచ్చుకుంటే విద్యుత్ ఛార్జీలను తగ్గించవచ్చు. కుప్పంను ప్రయోగశాలగా చూస్తా.. ఇక్కడికి అన్ని రకాల టెక్నాలజీలు తెస్తున్నాం. హంద్రీ-నీవా ద్వారా కుప్పం వరకు నీళ్లు తెచ్చాం.. నీటి భద్రత కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. నీటి సంరక్షణ విషయంలో ఆగస్త్య అకాడమీ ప్రతినిధులు వినూత్నంగా ఆలోచన చేయాలి. నీటి సంరక్షణ, నీటి సద్వినియోగం విషయంలో కుప్పంలో పైలెట్ ప్రాజెక్టు చేపడదాం" అని చంద్రబాబు తెలిపారు.

## రామకృష్ణ తీర్థ ముక్కోటికి ఏర్పాట్లు పూర్తి.. మార్గదర్శకాలు జారీ చేసిన తితిదే



తిరుమల: తిరుమలలో ఫిబ్రవరి 1న జరగనున్న శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటికి విచ్చే భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ తీర్థానికి ఆదివారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే యాత్రికులను
అనుమతించనున్నారు. ఉదయం 7 గంటలకు శ్రీవారి ఆలయ అర్చకులు మంగళవాయిద్యాలతో ఆలయ మాడ వీధుల గుండా పూలు, పండ్లు, స్వామివారి ప్రసాదాలు తదితర పూజా సామగ్రిని శ్రీరామకృష్ణ తీర్థానికి తీసుకెళతారు. అక్కడున్న శ్రీరామచంద్రమూర్తి, శ్రీకృష్ణుని విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పిస్తారు. భక్తులకు ప్రసాద వితరణ చేస్తారు.

### భక్తులకు మార్గదర్శకాలు..

12 ఏళ్ల వయస్సులోపు ఉన్న చిన్న పిల్లలు, అధికబరువు, ఆస్తమా, గుండె సంబంధిత సమస్యలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి అటవీ మార్గంలో ఈ తీర్థానికి నడిచి వెళ్లడానికి అనుమతి లేదు.
పాపవినాశనం వద్ద భక్తులను మెడికల్ స్క్రీనింగ్ చేసిన తర్వాతే తీర్థానికి అనుమతిస్తారు.
భక్తులకు అత్యవసర వైద్యం అందించేందుకు ఈ మార్గంలో రెండు అంబులెన్సులు, 4 మెడికల్ క్యాంపుల ఏర్పాటు.
భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఏపీఎస్‌ఆర్టీసీ 40 బస్సులను ఏర్పాటు చేస్తోంది.
ఈ తీర్థానికి వెళ్లే యాత్రికులకు తితిదే అన్నప్రసాద విభాగం ఆధ్వర్యంలో మంచినీరు, మజ్జిగ, పాలు, కాఫీ, పొంగళి, ఉప్మా, సాంబారన్నం, పెరుగన్నం పంపిణీ చేస్తారు.

# ప్రభుత్వం చేపే మంచిని చేరవేయండి

మొదటి పేజీ తరువాయి
తప్పుడు ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. మరోవైపు కాకినాడలో పర్యటించిన మంత్రి లోకేశ్.. జేఎన్టీయూ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. 'హలో లోకేశ్' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు.. లోకేశ్ ఆసక్తికర సమాధానాలు ఇచ్చారు. 'మీరెప్పుడైనా క్లాస్‌లకు బంక్ కొట్టారా?' అని విద్యార్థులు అడగ్గా.. లోకేశ్ నవ్వుతూ 'తాను ఎప్పుడూ బంక్ కొట్టలేదు' అని సమాధానమిచ్చారు. తన ఎంబీఏ చదువులో 90? అటెండెన్స్ ఉందని, తన భార్య బ్రాహ్మణికి 100? అటెండెన్స్ ఉందని ఆయన చెప్పారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా సంభాషించి, వారి సందేహాలను తీర్చారు మంత్రి లోకేశ్.

# 4 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి

మొదటి పేజీ తరువాయి
4 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని.. అందులో 80 శాతం స్థానికులకే ఇస్తామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసి, మందులు అందుబాటులో తెచ్చామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల తలెత్తుతున్న ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయని, త్వరలో పరిష్కారం చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. కాకినాడలో పర్యటించిన జేఎన్‌టీయూలో విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాదయాత్ర చేసిన తర్వాత చాలా విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. ప్రతి నెలా విద్యార్థులతో మాట్లాడతానని.. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి నెలా నిర్వహిస్తామని తెలిపారు. తాను చిన్నప్పుడు బట్టీ పట్టి చదవలేదని, పాఠం మొత్తం విని నేర్చుకునేవాడినని గుర్తుచేశారు. కుంభమేళా కార్యక్రమం చూసి క్రౌడ్ మేనేజ్‌మెంట్ నేర్చుకున్నానని తెలిపారు. 'డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను మొదటిసారి హైదరాబాద్‌లో చంద్రబాబు ఇంటికి భోజనానికి పిలిచినప్పుడు చూశాను. ఆ తర్వాత రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద చంద్రబాబును అరెస్టు చేసిన సమయంలో మా కుటుంబానికి అండగా నిలబడ్డారు. కష్టకాలంలో తోడుగా వచ్చిన వారిని ఎప్పుడూ మరచిపోకూడదు. మీరు కూడా ఈ విషయం గుర్తుంచుకోవాలి' అని విద్యార్థులకు మంత్రి నారా లోకేశ్ సూచించారు. కులం, మతం, ప్రాంతం పేరుతో కొంతమంది గొడవలు పెడుతున్నారని, ఏ కుటుంబంలో పుడతామో ఎవరి చేతుల్లోనూ ఉండదని చెప్పారు. కెమికల్ ఇంజనీరింగ్ మంచి కోర్సు అని, భవిష్యత్తులో అనకాపల్లిలో కెమికల్ ఫార్మా కంపెనీలు పెడతామని లోకేశ్ తెలిపారు. త్వరలో రాష్ట్రానికి 760 కంపెనీలు తీసుకొస్తున్నామని, అగ్రికల్చర్ ఎంత ముఖ్యమో.. పరిశ్రమలు కూడా అంతే ముఖ్యమని మంత్రి నారా లోకేశ్ అన్నారు. దావోస్ వెళ్లి వచ్చిన తర్వాత విశాఖపట్నంలో చాలా కంపెనీలకు శంకుస్థాపన చేశామని చెప్పారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి ఆసక్తికర సమాధానం ఇచ్చారు. 'మీరెప్పుడైనా క్లాస్‌లకు బంక్ కొట్టారా?' అని విద్యార్థులు అడగగా, లోకేశ్ నవ్వుతూ 'తాను ఎప్పుడు బంక్ కొట్టలేదు' అని సమాధానమిచ్చారు. తాను ఎంబీఏ చదువుతున్న సమయంలో 90శాతం అటెండెన్స్ ఉందని, తన భార్య బ్రాహ్మణికి 100 శాతం అటెండెన్స్ ఉందని ఆయన చెప్పారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా సంభాషించిన లోకేశ్.. వారి సందేహాలను నివృత్తి చేశారు.

# ఐపిఎస్ అధికారిపై ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి
తెలంగాణ ఐపీఎస్ అధికారుల సంఘానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ఎవరినీ ఉద్దేశ్యపూర్వకంగా అన్న మాటలు కాదు.. మనోభావాలు దెబ్బతింటే క్షమాపణలు చెబుతున్నాను. సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్బలంతో నాపై, నా కుటుంబం పై రాజకీయ కక్షకు తెగబడ్డారు. పోలీసులు, అధికారులు అంటే నాకు ఎంతో గౌరవం ఉంది. కానీ కొందరు.. మేము సమ్మక్క జాతరకు వెళ్తున్న క్రమంలో అడ్డుకొని, తీవ్ర ఒత్తిడికి గురి చేశారు. ఆ ఫ్రస్టేషన్, ఒత్తిడిలో తెలియకుండా నోరు జారాను. అంతే తప్ప ఉద్దేశ్య పూర్వకంగా అన్న మాటలు కావు. నా మాటలతో ఎవరివైనా మనోభావాలు దెబ్బతింటే వారికి నా క్షమాపణలు తెలియజేస్తున్నాను. ఈ విషయంలో కొందరు పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ వివాదాన్ని ఇంతటితో ముగించాలని అందరిని వేడుకుంటున్నాను.' అని అభ్యర్థిస్తూ కౌశిక్ రెడ్డి వీడియో విడుదల చేశారు. గురువారం నాడు వీణవంకలోని స్థానిక సమ్మక్క సారలమ్మ జాతరకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కుటుంబ సమేతంగా వెళ్లారు. ఆ సమయంలో పోలీసులకు, కౌశిక్ రెడ్డికి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. సహనం కోల్పోయిన కౌశిక్ రెడ్డి.. ఐపీఎస్ అధికారిని మతం పేరుతో దూషించారు. దీన్ని తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర ఐపీఎస్ అధికారుల సంఘం.. కౌశిక్ రెడ్డి తీరును తీవ్రంగా ఖండించింది. ఆయన చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని.. వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో స్పందించిన కౌశిక్ రెడ్డి.. పోలీసులకు క్షమాపణలు చెబుతూ ఎక్స్ వేదికగా వీడియో విడుదల చేశారు. తన వ్యాఖ్యల పట్ల వివరణ ఇచ్చారు. తన క్షమాపణల అనంతరం ఈ వివాదాన్ని ఇక్కడితో ముగించాలని కౌశిక్ రెడ్డి కోరారు. అయితే ఐపీఎస్ అధికారిపై బీఆర్ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఐపీఎస్ అధికారుల అసోసియేషన్ పేర్కొంది. మతం పేరుతో ఆరోపణలు చేయడం దారుణమని చెప్పుకొచ్చింది. కరీంనగర్ సీపీ గౌస్ ఆలంపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. విధుల్లో నిబద్ధతతో పనిచేస్తున్న అధికారిపై వ్యక్తిగత దాడి చేశారని అసోసియేషన్ మండిపడింది. మత మార్పిడుల ఆరోపణలకు ఎలాంటి ఆధారాలూ లేవని తెలంగాణ ఐపీఎస్ అధికారుల అసోసియేషన్ స్పష్టం చేసింది. ఈ ఘటన సివిల్ సర్వీస్ అధికారుల మనోబలాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని తెలిపింది. ఎమ్మెల్యే ప్రవర్తనపై తక్షణ విచారణకు డిమాండ్ చేసింది. ఎమ్మెల్యే నుంచి బహిరంగ క్షమాపణ కోరింది. ప్రస్తుతం పనిచేస్తున్న అధికారి మతమార్పిడికి ప్రయత్నిస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తూ.. అతని మతం గురించి చేసిన ఆరోపణలతో తీవ్రంగా కలత చెందుతున్నామని పేర్కొంది. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ క్రమంలో కౌశిక్ రెడ్డి క్షమాపణలు తెలిపారు.

## జంతువుల కొవ్వులు లేవని ఎక్కడా నిర్ధరణ కాలేదు: తితిదే ఛైర్మన్ బీఆర్‌నాయుడు

మొదటి పేజీ తరువాయి
శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కమీషన్ల కోసం కక్కుర్తిపడి భోలే బాబా డెయిరీకి టెండర్లు ఇచ్చారని, గత తితిదే ఛైర్మన్, ముఠా మేస్త్రి సహకారం లేకుండా ఇవన్నీ చేయగలరా అని ప్రశ్నించారు. "సుబ్బారెడ్డి పీఏ చిన్నప్ప ఖాతాలోకి రూ.కోట్లు వచ్చాయి. ఆ ఖాతా నుంచి ఎక్కడికి వెళ్లాయో సీబీఐ వెల్లడించాలి. ఈ అక్రమాల వెనుక ఉన్నవారి పేర్లు బయటపెట్టాలని సీబీఐని కోరుతున్నాం. కూటమి ప్రభుత్వం రాకుంటే ఆ కల్తీ



నెయ్యి ఇంకా కొనసాగేది. దుర్మార్గుల నుంచి తితిదేని మనమంతా కాపాడుకోవాలి"అని బీఆర్ నాయుడు అన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా

- మంత్రి పొంగులేటి సన్నిహితులు జూపల్లి రమేష్--శశికళ దంపతుల నామినేషన్లు
- సిపిఎం నేతల మద్దతుతో ఎమ్మెల్యే జారె ఆధ్వర్యంలో
- భారీ ర్యాలీ

జనసముద్రంన్యూస్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ దూకుడుగా ముందుకు సాగుతోంది. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అత్యంత సన్నిహితులు, కాంగ్రెస్ పార్టీ నమ్మకమైన నాయకులు జూపల్లి రమేష్, శశికళ దంపతులు అశ్వారావుపేట మున్సిపాలిటీలో రెండు వార్డులకు అధికారికంగా నామినేషన్లు దాఖలు చేయడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

నామినేషన్ దాఖలు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పార్టీ జెండాలు, నినాదాలతో నామినేషన్ కేంద్రం పరిసరాలు కాంగ్రెస్ మయం అయ్యాయి. అభ్యర్థులకు మద్దతుగా కాంగ్రెస్ జిందాబాద్, అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ కావాలి వంటి నినాదాలతో వాతావరణం ఉత్సాహంగా మారింది. నామినేషన్ అనంతరం అశ్వారావుపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో



భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని అభ్యర్థులకు అండగా నిలిచారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో పాటు, కాంగ్రెస్ కు బహిరంగంగా మద్దతు ప్రకటించిన సిపిఎం నేతలు, కార్యకర్తలు కూడా ఈ ర్యాలీలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గుర్రాల చెరువు నుండి పట్టణంలోని ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు, నివాస ప్రాంతాల గుండా సాగిన ఈ ర్యాలీ ప్రజల దృష్టిని ఆకర్షించింది. మహిళలు, యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ర్యాలీ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాలు ఎగిరిపడగా, డప్పులు, నినాదాలతో అశ్వారావుపేట పట్టణం రాజకీయ ఉత్సాహంతో నిండిపోయింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, అశ్వారావుపేట మున్సిపాలిటీని అభివృద్ధి బాట పట్టించాలంటే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలి. అర్హత, అనుభవం ఉన్న అభ్యర్థులను గెలిపిస్తే పట్టణ ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తాం. జూపల్లి రమేష్, శశికళ దంపతులు ప్రజల మధ్య నుంచే ఎదిగిన నాయకులు. వారి సేవా దృక్పథం అందరికీ తెలుసు అని అన్నారు.

అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పేదల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. మున్సిపాలిటీలో తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జూపల్లి రమేష్, శశికళ దంపతులు మాట్లాడుతూ, తమపై విశ్వాసం ఉంచిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి, ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేసి, అశ్వారావుపేట మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, పట్టణ నాయకులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, సిపిఎం నేతలు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గాంధీ చూపిన అహింస మార్గంలోనే సేవ...

# వర్ధంతిలో ఘన నివాళులు

మల్కాజ్‌గిరి 30జనవరి (జనసముద్రం న్యూస్):



మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మానవసేవే మాధవసేవ గ్రూప్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్‌లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మానవసేవే మాధవసేవ గ్రూప్ అధ్యక్షుడు కుమ్మరి రాజు మాట్లాడుతూ, అహింసను ఆయుధంగా మార్చుకొని దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహా పురుషుడు మహాత్మా గాంధీ అని అన్నారు. గాంధీతో పాటు ఎందరో మహనీయులు చేసిన త్యాగాల ఫలితంగానే మన దేశానికి స్వాతంత్రం లభించిందని, అలాంటి మహనీయులను వారి జయంతి, వర్ధంతి సందర్భాల్లో స్మరించుకొని గౌరవించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి శ్రీనివాస్ ముదిరాజ్, జంగాల శ్రీరామ్ యాదవ్, శ్రీనివాస్ చారి, యాదగిరి, హాస్టల్ లింగం, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## నేరెడ్మెట్--వాయుపురి రాకపోకలకు ఊరట...

## 48 లక్షలతో రోడ్డు పనులకు శ్రీకారం..





మల్కాజ్‌గిరి30 జనవరి (జనసముద్రం న్యూస్):

మల్కాజ్‌గిరి, వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ మెయిన్ రోడ్‌లో గౌరీశంకర్ అపార్ట్మెంట్ నుంచి లిటిల్ పీర్ల్స్ హై స్కూల్ వరకు రూ.48 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన రోడ్డు పనులకు కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి శుక్రవారం కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, మల్లేష్ యాదవ్, విజయలక్ష్మి, జయమ్మ, బూత్ నాయకులు, స్థానిక కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఈ రోడ్డు నిర్మాణంతో నేరెడ్మెట్ నుంచి వాయుపురి వెళ్లే ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తగ్గి రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. అలాగే రోడ్డు పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు.

# అలియాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జనవరి 30

మల్కాజిగిరి శాసనసభ్యులు, అలియాబాద్ మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అలియాబాద్ మున్సిపల్ పరిధిలో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లాల్‌గడి మలక్‌పేట్ -- వార్డు నెంబర్లు తలారి కృష్ణ 6, చీదు వనజ శ్రీనివాస్ రెడ్డి 16,అలియాబాద్ -- వార్డు నెంబర్లు దాసరి నరసింహ 7, బండి రామ్ రెడ్డి 8, బోయిని రోజా రాజు 20, తుర్కపల్లి -- వార్డు నెంబర్లుదాసరి రవి 3, జీడిపల్లి కవిత జనార్దన్ రెడ్డి 4, యూసఫ్ బాబా 13 ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం



చేపట్టారు.

ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్రానికి అందించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేస్తూ, ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలోకార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, అలియాబాద్ మున్సిపల్‌లో పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులు,మల్కాజిగిరి నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, జె.ఏ.సి. వెంకన్న, మురుగేష్, రాము యాదవ్, లక్ష్మణ్ యాదవ్, అరుణ్ రావు, వంగ వెంకట్ రెడ్డి, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, మారుతి ప్రసాద్, ఉస్మాన్, శివ గౌడ్, సుమన్ గౌడ్, సాయి గౌడ్, నవీన్ రాజ్, రాజేష్, శంకర్ రావు, శ్రీనివాస్, శ్రీధర్ గౌడ్, మోసిన్, లతా తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించిన కార్పొరేటర్ మేకల సునీత..

మల్కాజ్‌గిరి 30 జనవరి, జనసముద్రం న్యూస్ ..



జాతిపిత మహాత్మా గాంధీ సేవలు చిరస్మరణీయమని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ పేర్కొన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఇందిరా నెహ్రూ నగర్ లో గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నేటి యువత నడవాల్సిన అవసరం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సి.ఎస్.ఆర్ ఫండ్స్‌తో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆధునీకరణ

జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జనవరి 31

సి.ఎస్.ఆర్ ఫండ్స్ ద్వారా సేల్స్‌ఫోర్స్ సంస్థ వారి సౌజన్యంతో ప్రభాకర్ రెడ్డి నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని పూర్తిగా మరమ్మత్తులు చేసి, ఆధునీకరించిన అనంతరం పాఠశాల భవన ప్రారంభోత్సవ కార్యక్రమం మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేతుల మీదుగా బూరుగుపల్లి రామ్మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున అధికారికంగా ప్రారంభించారు.

ఈ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి బూరుగుపల్లి రామ్మోహన్ ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రారంభోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మల్కాజ్‌గిరి



పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు అందినప్పుడే నాణ్యమైన విద్య సాధ్యమవుతుందని, ఈ తరహా సి ఎస్ ఆర్ కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు బలమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు.

అదేవిధంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, సేల్స్‌ఫోర్స్ సంస్థ సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి చేయూతనివ్వడం ప్రశంసనీయమని అన్నారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాల పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలకు ఆధునిక సౌకర్యాలు కల్పించడమే నిజమైన సామాజిక సేవ అని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని ప్రాంతాల్లో జరగాలని ఆకాంక్ష వ్యక్తం చేస్తూ రామ్మోహన్ గారిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీశైలంలో కరివేన బ్రాహ్మణ సత్రం పై దాడిని తీవ్రంగా ఖండించిన గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం.

జన సముద్రం న్యూస్ జనవరి 30 బ్యూరో చీఫ్



ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలో 125 సంవత్సరాలకు పైగా అఖిల భారతీయ కరి వెన బ్రాహ్మణ నిత్యాన్న దాన సత్రం పేరుతో అన్నదాన సత్రం నిర్వహిస్తూ శ్రీశైల0 క్షేత్రానికి వచ్చిన బ్రాహ్మణులకు, బ్రాహ్మనేతరులకు ప్రతినిత్యం అన్నదానం నిర్వహిస్తున్న కరి వెన బ్రాహ్మణ సత్రం పై దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ముందస్తు సమాచారం ఇవ్వకుండా ప్రోక్లే న్తో దాడి చేయించడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావఝుల. రవికుమార్ తెలిపారు. కాలి బాట ద్వారా భక్తులు శ్రీశైలం వెళ్తున్న రోజులలో వచ్చిన భక్తులకు కనీసవసతి, భోజన సదుపాయం కల్పిస్తు సంబంధిత అధికారుల అనుమతులతో అన్నదాన సత్రాలు నిర్మించి భక్తులకు సహాయపడుతున్న సత్రాల పై ముందస్తు సమాచారం ఇవ్వకుండా దేవాదాయ శాఖ వారు దాడులు చేయడం మంచి సాంప్రదాయం కాదని, ఎవరితో వివాదాలు లేకుండా సమాజంలో బాధ్యతగా ఉంటున్న బ్రాహ్మణ సంస్థలపై అక్రమంగా దాడులు చేస్తున్న ఈ సంఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌ.. శ్రీ. చంద్రబాబు నాయుడు గారు బ్రాహ్మణ శ్రేయోభిలాషి దేవాదాయ శాఖ మంత్రివర్యులు గౌ.. శ్రీ రమణారెడ్డి గారు జోక్యం చేసుకొని భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా బ్రాహ్మణ సమాజానికి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు బ్రాహ్మణ సంఘాలు తెలిపాయి.

## ఎల్కతుర్తి మండలం దామెరలో సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న జె ఎస్ ఆర్

ఎల్కతుర్తి జనవరి 30 (జనసముద్రం)

హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ ఆహ్వానం మేరకు సమ్మక్క సారలమ్మ అమ్మ వారిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె ఎస్ ఆర్ దర్శించుకోవడం జరిగింది. అనంతరం అమ్మ వార్లకు మొక్కులు చెల్లించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో దామెర గ్రామ సర్పంచ్ వంకని చేరాలు పద్మ,మరియు




మాజీ సర్పంచ్ చల్ల రవీందర్ రెడ్డి,బిజెపి నాయకులు సాతురీ ప్రభాకర్, అంబిరి శ్రీనివాస్, కొమ్మిడి లచ్చిరెడ్డి, బిజెపి గ్రామ అధ్యక్షులు శ్యాం సింగ్, మల్లయ్య,చింతలపల్లి మాజీ సర్పంచ్ కుడితాడి రాజుఅనిత,రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జాతిపిత 78 వ వర్ధంతి

**అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా మౌనం పాటించిన నాయకులు**

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 30

ఎల్లారెడ్డిపేట





జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు బొమ్మకంటి రవి గుప్తా ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా పాల్గొన్న అందరూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బందారపు బాల్ రెడ్డి. ఈవో ప్రవీణ్ కుమార్, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు బొమ్మ కంటి రాజయ్య గుప్తా బుస గంగాధర్ గుప్తా చకినం మధు గుప్తా గంప నాగేంద్రం గుప్తా గంప అంజయ్య గుప్తా,బొమ్మ కంటి భాస్కర్ గుప్తా,రాజు గుప్తా బొమ్మకంటి అశోక్ గుప్తా, సీనియర్ జర్నలిస్టు బండారి బాల్ రెడ్డి,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్,ప్రముఖ ఫోటోగ్రాఫర్ ముత్యాల ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్, మెగి నర్సయ్య, గుర్రపు రాములు, నవాబు, వార్డు సభ్యులు శ్యామ మంజుల,అంతేర్పుల గోపాల్ చెన్నయ్య దోనుకుల రామచంద్రం మల్లారం మానస రాజేందర్ రెడ్డి గరిపెల్లి అశోక్ గుప్తా తదితరులు పాల్గొని పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

గ్రామపంచాయతీలో

ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ బందారపు బాల్ రెడ్డి వార్డు సభ్యులు గ్రామ ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు

# బాగా చదువశీడి.....





**బహుమతి 2.2కోట్లు గెలవండి.......**

**తీగల గిరిధర్ రెడ్డి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్**

జనవరి 30 జనసముద్రం న్యూస్ తుంగతుర్తి

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం నూతనకల్ మండలం కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాగా చదవండి 2.2కోట్లు గెలుచుకోండి అనే కార్యక్రమనికి సంబందించిన కరపత్రం ఆవిష్కరణ చేసిన లితుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ఈ సందర్భంగా చైర్మన్ గిరిధర్ రెడ్డి గారు మాట్లాడుతూ..... విద్యార్థులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటున్నాను బాగా చదవండి 2.2కోట్లు గెలుచుకొండి అనే కార్యక్రమం నిర్వహిస్తున్న శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారికీ ధన్యవాదములు తెలియజేస్తూ ఈ అవకాశన్ని మండలం లోని పదవ తరగతి విద్యార్థులు అందరూ వినియోగించుకోవాలి అని, మండల స్థాయి లో,నియోజకవర్గం, జిల్లా,రాష్ట్ర స్థాయి లలో రాణించాలని, ప్రైజ్ మనీ గెలుచుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమం లో .........

గ్రామ సర్పంచ్ మల్లికార్జున్,

శ్రీరామ్ చిట్స్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు

# కల్వకుర్తి కాంగ్రెస్‌కు భారీ షాక్

**జైపాల్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిన మైనారిటీ యువకులు**





కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీపై ప్రజలు పూర్తిగా విశ్వాసం కోల్పోయారని మాజీ శాసన సభ్యులు జైపాల్ యదవ్ అన్నారు. శుక్రవారం రోజున కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మైనారిటీ యువకులు అతీక్ భారీ,ఇంతియాజ్, షన్ను, మహమూద్,షఫీ, ఆరీఫ్ మరియు 50 మంది యువకులకు జైపాల్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో మోసపోయిన ప్రజలు తీవ్ర నిరాశతో ఉన్నారని అందువల్లనే ప్రజలు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మాత్రమే ఉన్నాయని, కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమిలేదని స్పష్టంచేశారు. మైనారిటీలకు సంక్షేమ పథకాలు అందించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యలను విస్మరించి కేవలం రాజకీయ లాభాలకే పరిమితమైందని విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అన్ని వర్గాల అభ్యున్నతికి లక్ష్యంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. అదేవిధంగా మైనారిటీలకు నిజమైన భద్రత, అభివృద్ధి బీఆర్ఎస్ పాలనతోనే సాధ్యమనే నమ్మకంతో వారు ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత మంది పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి,కల్వకుర్తి మున్సిపాలిటీ అధ్యక్షుడు బావండ్ల మధు, మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్,మాజీ కౌన్సిలర్, సూర్యప్రకాష్ రావు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాలయ్య,భగత్ సింగ్,మైనారిటీ నాయకులు తాహెర్ అలీ, ఆయూబ్, కరోనా ఖాదర్,ముఖరం ఖాన్,నజీర్,ఇజాజ్,సమి,అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్ల హక్కుల పోరాటం కోసం బరిలోకి గొట్టే నాగరాజు యాదవ్:

**19వ వార్డులో ఘనంగా నామినేషన్**

జనసముద్రం న్యూస్ జనవరి 31 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సీ రిపోర్టర్ అలవాల రవి



హుజూర్ నగర్ పట్టణం జనవరి 30 (మరొకిరణలు):

తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ నేడుహుజూర్ నగర్ పట్టణం లో 19వ వార్డు అభ్యర్థిగా తన నామినేషన్‌ను ఉత్సాహభరిత వాతావరణంలో దాఖలు చేశారు. ప్రైవేట్ విద్యా రంగంలో పనిచేస్తున్న వేలాది మంది ఉపాధ్యాయుల గొంతుకను చట్టసభల్లో వినిపించేందుకు, వారికి అండగా నిలిచేందుకే ఈ ఎన్నికల బరిలో నిలుస్తున్నట్లు ఈ సందర్భంగా గొట్టే నాగరాజు యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు చికాకుల శ్రీనివాసచారి, జిల్లా సహాయ కార్యదర్శి ఏ. విజయ్ కుమార్ పాల్గొని ఆయనకు పూర్తి మద్దతు ప్రకటించడంతో పాటు, ప్రైవేట్ టీచర్ల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ టీచర్లు మాట్లాడుతూ నిరంతరం ప్రైవేట్ టీచర్ సమస్యల పై పోరాడుతున్న గొట్టే నాగరాజు యాదవ్ ను గెలిపించుకుంటామని అన్నారు.

# మాజీ సీఎం కేసీఆర్ పై అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసు ఎత్తి వేయాలి..

**తాటికొండ సీతయ్య బిఆర్ఎస్ మండల అధ్యక్షులు**

జనవరి 30 జనసముద్రం న్యూస్ తుంగతుర్తి



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో తాటికొండ సీతయ్య మాట్లాడుతూ...సిట్ విచారణ పేరుతో మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ కు నోటీస్ లు ఇవ్వడాన్ని నిరసిస్తూ తుంగతుర్తి మండల కేంద్రం లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేసి ఆయన కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన రెండు సంవత్సరాలుగా ఫోన్ ట్యాపింగ్ పేరుతో మాజీ మంత్రులు హరీష్ రావు కేటీఆర్ సంతోష్ లతో పాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను వేధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం..

అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసు ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు అధికారంలోకి రావడానికి ఇచ్చిన అన్ని వాగ్దానాలను 6గ్యారంటీ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో.... జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్ మాజీ వైస్ ఎంపీపీ మట్టిపెల్లి శ్రీశైలం దొంగరి శ్రీనివాస్ సర్పంచ్ లు శ్రీనివాస్ రెడ్డి మనోజ్ రమేష్ కర్ణాకర్ మండల నాయకులు మల్యాల రాములు గుడిపాటి వీరయ్య కడారి దాసు గోపగాని రమేష్ మట్టిపెల్లి వెంకట్ సోమేశ్ యాకూబ్ గునిగంటి యాదగిరి తునికి లక్ష్మి గోపగాని శ్రీనివాస్ తడకమళ్ల రవికుమార్ బొంకూరి మల్లేష్ బొజ్జ సాయికిరణ్ వెంకటేష్ భాస్కర్ మహేందర్ గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# పెంచికల్పహాడ్ ఉచిత వైద్యం శిబిరము ...





జన సముద్రం న్యూస్;

భువనగిరి మండలంలోని పెంచికల్పహాడ్ గ్రామంలో ఉచిత వైద్యం శిబిరము నిర్వహించినారు ఈ యొక్క క్యాంపులో 200 మందికి ఎక్కువగా పాల్గొని డాక్టర్ల సూచనల మేరకు రక్త పరీక్ష బీపీ ఎక్స్రే కండ్ల జోడు వారి వారి అవసరతలను బట్టి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది, అండ్ ఆఫ్ డైరెక్టర్ జంగా జయరాజు గారి మెడికల్ టీ బృందం మరియు అనేకులు పాల్గొన్నారు, ఇట్టి కార్యక్రమంలో పెంచికలపాడు గ్రామ సర్పంచ్ మల్లికార్జున్ రెడ్డి ఉప సర్పంచ్ నరసింహ రావు సెక్రెటరీ నరసింహులు వార్డ్ మెంబర్స్ గ్రామ పెద్దలు ప్రముఖులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు ఏషియన్ ఇండియన్ మినిస్ట్రీస్ రెవరెండ్ సామ్యూల్ అండ్ బందెల డైరెక్టర్ గారి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయంతో మరియు హ్యాండ్ ఆఫ్ వారి ఆధ్వర్యంలో మరియు విజయం ఆధ్వర్యంలో క్యాంప్ నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో స్థానికులు ప్రజాప్రతినిధులు పాస్టర్లు జాన్ ప్రసాద్, దినకర్, జాన్సన్, సిలివేరి ఏసు మరియు మహేష్ మరియు హైదరాబాద్ నుండిడాక్టర్ల బృందం టెక్నీషియన్ పాల్గొన్నారు సహాయకులుగా సామ్యూల్, సువర్ణ ప్రేమ ఎబినేజర్ ప్రభు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ బరిలోకి జనసేన పార్టీ: జనసేన పార్టీ ఇంచార్జ్ కొర్ర చందు నాయక్

జన సముద్రం న్యూస్ జనవరి. 30.దేవరకొండ. నల్గొండ జిల్లా



దేవరకొండ పట్టణం 16 వార్డు నామినేషన్ జనసేన పార్టీ ఇంచార్జ్ కొర్ర చందు నాయక్ వేయడం జరిగింది అనంతరం జనసేన పార్టీ ఇంచార్జ్ కోర్ర చందు నాయక్ మాట్లాడుతూ మున్సిపల్ ఎలక్షన్లో జనసేన పార్టీ రంగంలో దిగనుంది జనసేన పార్టీ ఏర్పడ్డప్పటినుంచి పార్టీలో ఉంటూ దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు నా వంతు కృషి చేస్తూ అన్ని వేళలో విద్య వైద్యం విషయంలో అధికారులకు అధికార పార్టీతో కొట్లాడి ప్రజలకు న్యాయం చేసే విధంగా జనసేన పార్టీ ముందుంటుందని అలాగే రాబోయే రోజుల్లో జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఊహించుకొని స్థానాలు జనసేన పార్టీ ఉంటుందని ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి అయినట్టు తెలంగాణ రాష్ట్రంలో కూడా జనసేన పార్టీ వస్తే అభివృద్ధి బాగుంటుందని ప్రజలు అంటున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో బెజవాడ శేఖర్, హనుమంతు, గోపి వినోద్, శివ రమేష్, శంకర్ తదితరులు నామినేషన్ లో పాల్గొన్నారు

# 12వ వార్డు పరిధిలో అగ్ని ప్రమాదం

**రెండు లక్షల ఆర్థిక సహాయం**

చొప్పదండి (జనసముద్రం న్యూస్:)



పట్టణంలోని 12వ వార్డు పరిధిలో అగ్ని ప్రమాదంతో ఇల్లు పూర్తిగా దగ్ధం అవడంతో స్థానిక నాయకుడు మాజీ పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి సమాచారం చేరవేశారు. బాధిత కుటుంబ సభ్యులతో బండి సంజయ్ ఫోన్ లో మాట్లాడి 2లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రవణ్, చల్ల అనుష్, సంబోజి సాయి, తడూరి రామ కృష్ణ లు ఉన్నారు.

## 4 వార్డు బిజెపి అభ్యర్థిగా నామినేషన్ వేసిన కండె హరిప్రసాద్.

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.



ఆమనగల్ మున్సిపాలిటీ జంగారెడ్డి పల్లి 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కండె హరిప్రసాద్. నామినేషన్ వేయడం జరిగింది మున్సిపాలిటీ ఎన్నికలో. 30 సంవత్సరాలుగా రాజకీయ ఊహ వచ్చినప్పటి నుండి ఒక ఉద్యమ నాయకుడిగా ప్రజా సమస్యలపైన పోరాడుతూ ఇంతకుముందు మీ జడ్పిటిసి గా అంచెలంచెలుగా ఎదుగుతూ,అదే మమకారంతో ప్రజల్లో నిత్యం తిరుగుతూ, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను, స్ట్రీట్ లైట్లు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానాని. అవకాశం ఇవ్వాలని కోరుతున్నా మీ ఆశీర్వాదంతో మీ ముందుకు వస్తున్న.నా మీద నమ్మకంతో ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని మనవి.

# పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి,

**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 30, 2026:





2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా మంచిర్యాల జిల్లాలో ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఎన్నికల సందర్భంగా జరుగుతున్న పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో ఏర్పాటు చేసిన 265 పోలింగ్ కేంద్రాలకు గాను 265 మంది పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 53 మంది రిజర్వ్ పి. ఓ.లు, 265 మంది ఎ.పి.ఓ.లతో పాటు 20 శాతం అదనంతో 53 మంది ఎ.పి.ఓ.లు, 795 మంది ఓ.పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 159 మంది ఓ.పి.ఓ.లను రాండమైజేషన్ జరిగిందని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులలో ఏర్పాటు చేసిన 68 పోలింగ్ కేంద్రాలకు గాను 68 మంది పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 14 మంది రిజర్వ్ పి. ఓ.లు, 68 మంది ఎ.పి.ఓ.లతో పాటు 20 శాతం అదనంతో 14 మంది ఎ.పి.ఓ.లు, 204 మంది ఓ.పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 41 మంది ఓ.పి.ఓ.లను రాండమైజేషన్ జరిగిందని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులలో ఏర్పాటు చేసిన 36 పోలింగ్ కేంద్రాలకు గాను 36 మంది పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 7 మంది రిజర్వ్ పి. ఓ.లు, 36 మంది ఎ.పి.ఓ.లతో పాటు 20 శాతం అదనంతో 7 మంది ఎ.పి.ఓ.లు, 108 మంది ఓ.పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 22 మంది ఓ.పి.ఓ.లను రాండమైజేషన్ జరిగిందని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 22 వార్డులలో ఏర్పాటు చేసిన 45 పోలింగ్ కేంద్రాలకు గాను 45 మంది పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 9 మంది రిజర్వ్ పి. ఓ.లు, 45 మంది ఎ.పి.ఓ.లతో పాటు 20 శాతం అదనంతో 9 మంది ఎ.పి.ఓ.లు, 135 మంది ఓ.పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 27 మంది ఓ.పి.ఓ.లను రాండమైజేషన్ జరిగిందని తెలిపారు. లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో ఏర్పాటు చేసిన 15 పోలింగ్ కేంద్రాలకు గాను 30 మంది పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 6 మంది రిజర్వ్ పి. ఓ.లు, 30 మంది ఎ.పి.ఓ.లతో పాటు 20 శాతం అదనంతో 6 మంది ఎ.పి.ఓ.లు, 90 మంది ఓ.పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 18 మంది ఓ.పి.ఓ.లను రాండమైజేషన్ జరిగిందని తెలిపారు. సిబ్బంది తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణలో గడువు సమయాన్ని ఖచ్చితంగా అమలు చేయాలి,

**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 30, 2026:





మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో సమయపాలన కచ్చితంగా పాటించాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.అన్వేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, నామినేషన్ల స్వీకరణలో సమయపాలన ఖచ్చితంగా పాటించాలని, సాయంత్రం 5 గంటలకు గేటు మూసివేయాలని, గేటు లోపల ఉన్నవారికి టోకెన్లు అందజేసి వరుస క్రమంలో నామినేషన్లు స్వీకరించాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ల స్వీకరణలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కొరకు టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, నామినేషన్ దరఖాస్తులు నింపడం, జతపరచవలసిన పత్రాలు, ఇతర వివరాల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నామినేషన్ దరఖాస్తులు పూర్తి చేసిన అభ్యర్థులు హెల్ప్ డెస్క్ వద్ద పరిశీలించుకుని సరైన నామినేషన్లు దాఖలు చేయాలని తెలిపారు. 31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, 2వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు చర్యలు తగవు : పగడాల సతీష్ రెడ్డి.

పినపాక, జనవరి 30,

జన సముద్రం న్యూస్.



- చరిత్రను విచారణలతో కాదు, ప్రజల తీర్పుతోనే రాస్తారు.

కేసీఆర్, కేటీఆర్ తో పాటు ఇతర బీఆర్ఎస్ నాయకులకు కు సిట్ నోటీసులు ఇవ్వటాన్ని బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ లో పార్టీ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులను చేసేది విచారణ కాదన ఇది ప్రతీకారమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కక్షసాధింపు రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను దాచిపెట్టేందుకు, పాలనా లోపాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ తరహా విచారణలు చేపడుతున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు.

విచారణల పేరుతో మాజీ ముఖ్యమంత్రి, నాయకులకు నోటీసులు ఇవ్వడం కక్షసాధింపు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. ఇది న్యాయ ప్రక్రియ కాదని, ప్రతీకార చర్యలేనని వ్యాఖ్యానించారు.

తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం పదిలమని, నోటీసులు, బెదిరింపులతో తెలంగాణ చరిత్రను చెరిపివేయలేరని స్పష్టం చేశారు.

తెలంగాణ ఉద్యమాన్ని, రాష్ట్ర ఆత్మగౌరవాన్ని అవమానించే ప్రయత్నాలు చేస్తే ప్రజలే తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు. ఈ రాజకీయ దురుద్దేశపూరిత చర్యలను భారత రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు.

ప్రజల పక్షాన నిలబడి, ప్రజల గొంతుకగా అన్యాయ పాలనకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తామని వెల్లడించారు. తెలంగాణ చరిత్రను విచారణలతో కాదు, ప్రజల తీర్పుతోనే ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్తిబాబు, సీనియర్ నాయకులు భవాని శంకర్, దాట్ల వాసు బాబు, గుమ్మడి గాంధీ, రవి శేఖర్ వర్మ, చింతపండు సత్యం, చెన్నకేశవులు, జహంగీర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు చేయూత అందించిన డిండి యువత





జనసముద్రం న్యూస్ జనవరి 30 : డిండి :-

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని ముదిరాజ్ కుటుంబానికి చెందిన పొలం శ్యామలమ్మ,రజక కుటుంబానికి చెందిన నల్లగంతుల ఇదమయ్య అనారోగ్యంతో శుక్రవారం మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న డిండి యువత చేయూత ఫౌండేషన్ సభ్యులు ఇరువురి మృతదేహాలను సందర్శించి నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి,ఫౌండేషన్ తరపున కుటుంబానికి పదివేల రూపాయల చొప్పున 20వేల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఆమనగంటి కృష్ణ,బాదమోని శ్రీనివాస్ గౌడ్,బొల్లె శైలేష్,మృతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరి పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు ...

మల్కాజ్‌గిరి 30జనవరి (జనసముద్రం న్యూస్):



రోడ్డు మార్గాల్లో అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల జరుగుతున్న ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ సేఫ్టీపై అవగాహన కల్పించే సదస్సును మల్కాజ్గిరి చౌరస్తాలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్.ఐ. శంకర్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి పోలీసులు స్థానిక ప్రజల సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పోలీసులు, రోడ్డు భద్రత పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియమాలను నిర్లక్ష్యం చేయడం వల్ల జరిగే చిన్న తప్పిదం కూడా ఒక కుటుంబాన్ని పూర్తిగా నష్టపోయే స్థితికి నెట్టవచ్చని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు మరియు రోడ్డు పై ప్రయాణించే వ్యక్తి ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌ను కచ్చితంగా పాటించాలని, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం తప్పనిసరిగా చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు పాటించకపోతే ఎదురయ్యే పరిణామాలు అత్యంత తీవ్రంగా ఉంటాయని, అందుకే ఎప్పుడూ రోడ్డు భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలకు వివరించారు.

## మల్కాజ్‌గిరి డిప్యూటీ కమిషనర్‌ను కలిసిన మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్..

మల్కాజ్‌గిరి 30 జనవరి (జనసముద్రం న్యూస్):



మల్కాజ్‌గిరి కార్పొరేటర్ శ్రవణ్, మల్కాజ్గిరి డిప్యూటీ కమిషనర్ సుల్తానా గారిని శు క్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ, సర్కిళ్ల పునర్విభజన అనంతరం శానిటైజేషన్ పనితీరు పూర్తిగా దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. శానిటైజేషన్‌పై పూర్తిస్థాయిలో దృష్టి సారించి, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని డిప్యూటీ కమిషనర్‌ను కోరారు.అదేవిధంగా వీధి దీపాల సమస్యలపై దృష్టి ఆకర్షించారు. పాత అధికారి బదిలీ కావడంతో నూతన ఏఈ కవితతో సమన్వయం చేసుకొని, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి విద్యుత్ స్తంభాల తరలింపు, నూతన లైట్ల ఏర్పాటుపై ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఇక సర్కిల్ పరిధిలో దోమల బెడద తీవ్రంగా ఉందని, ఫాగింగ్ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయిందని పేర్కొంటూ, దాన్ని వెంటనే పునరుద్ధరించాలని కోరారు.ఈ సమావేశంలో లక్ష్మణ్, జైకృష్ణ, నందు, మురళి, సంతోష్, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి బార్ అసోసియేషన్ ఎలక్షన్ విజయవంతం

**బార్ అధ్యక్షులు అన్నెపర్తి జ్ఞానసుందర్**

జనవరి 30 జనసముద్రం న్యూస్ తుంగతుర్తి



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు తుంగతుర్తి బార్ అసోసియేషన్‌లో విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ ఎన్నికల్లో 100 శాతం పోలింగ్ నమోదు కావడం విశేషం రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ ఎం.డి. పర్వీన్ ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు.ఈ ఎన్నికల్లో తుంగతుర్తి బార్‌కు చెందిన అందరూ న్యాయవాదులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దీర్ఘకాలం తరువాత న్యాయవాదులు తమ ఓటు హక్కును పూర్తిస్థాయిలో వినియోగించుకున్నారని బార్ అధ్యక్షుడు శ్రీ జ్ఞాన సుందర్ తెలిపారు. న్యాయవాదుల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తి, వృత్తిపరమైన బాధ్యత భావన ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించిందన్నారు.ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంతంగా, సవ్యంగా జరిగిందని, ఇందుకు సహకరించిన అందరూ న్యాయవాదులకు, ఎన్నికల సిబ్బందికి, బార్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలియజేసింది న్యాయ వాదులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సీఎం కప్ విజేతలకు సన్మానం

జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, జనవరి 30, మెదక్ జిల్లా:



చిన్నశంకరంపేట పట్టణంలో గురువారం నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ వాలీబాల్ ఫైనల్స్ లో గజగట్లపల్లికి చెందిన విద్యార్థులు విజేతలుగా నిలిచారు. గ్రామానికి పేరు తెచ్చిన విద్యార్థులకు సర్పంచ్ బండారు నాగభూషణం, పాలకవర్గం సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బర్మాల రాజు, పంచాయతీ కార్యదర్శి సంతోష్ , మచ్చ కార్మిక సంఘం అధ్యక్షుడు పసుల వెంకట్, వార్డ్ మెంబర్ శ్రీలత నరేష్ గౌడ్, యాదగిరి, గణేష్, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# ‘వారణాసి’ ఏప్రిల్ 7న విడుదల?



ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఆత్రుతగా ఎదురు చూస్తున్న సినిమాల్లో ‘వారణాసి’ ఒకటి. మహేశ్‌బాబు – ఎస్.ఎస్.రాజమౌళి కలయికలో రూపొందుతున్న ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 7న విడుదల అంటూ ప్రచారం ఊపందుకుంది. వారణాసిలో వెలసిన హోర్డింగులే ఈ ప్రచారానికి కారణం. వివరాలేవీ లేకుండా కేవలం విడుదల తేదీతో దర్శనమిస్తున్న ఆ హోర్డింగులు ‘వారణాసి’ సినిమాకి సంబంధించినవే అని సమాచారం. తెలుగునాట ఉగాది, ఉత్తర భారతంలో గుడి పడ్వా పండుగల్ని పురస్కరించుకుని ఆ రోజు చిత్రాన్ని విడుదల చేయాలని చిత్రబృందం నిర్ణయించినట్టు తెలుస్తోంది. త్వరలోనే ఈ సినిమా విడుదలపై స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి. పురాణాలు, కాల ప్రయాణం ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రంలో మహేశ్‌బాబు సరసన ప్రియాంక చోప్రా నటిస్తున్నారు. కె.ఎల్.నారాయణ, ఎస్.ఎస్.కార్తికేయ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ఎం.ఎం. కీరవాణి స్వరాలు సమకూరుస్తున్నారు.

# ప్రేమికుల రోజునే.. ప్రేమకి ఇన్సూరెన్స్

ప్రేమికుల రోజునే.. లవ్‌కి ఇన్సూరెన్స్ చేయించడానికి సిద్ధమవుతోందట కథానాయిక కృతి శెట్టి. ఇదంతా ఆమె నటించిన ‘ఎల్ఐకే’ (లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ) గురించే. కృతి, తమిళ హీరో ప్రదీప్ రంగనాథన్ ప్రధాన పాత్రలు పోషించిన చిత్రమిది. భారీ బడ్జెట్‌తో టైమ్ ట్రావెల్ నేపథ్యంలో విఘ్నేశ్ శివన్ తెరకెక్కించారు. గతేడాదే థియేటర్లలోకి రావాల్సిన ఈ సినిమా అనుకోని కారణాలతో పలుమార్లు వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఇప్పుడు దీన్ని ప్రేమికుల రోజు సందర్భంగా ఫిబ్రవరి 12న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఈ రొమాంటిక్ ప్రేమకథలో ఎస్‌జే సూర్య, గౌరీ కిషన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.



# అల్లు అర్జున్ సరసన శ్రద్ధ?





తమిళ దర్శకులతో వరుసగా సినిమాలు చేస్తున్నారు అల్లు అర్జున్. ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో సినిమా చేస్తున్న ఆయన, ఇటీవల లోకేశ్ కనగరాజ్ కథకి పచ్చజెండా ఊపిన సంగతి తెలిసిందే. ఆ ప్రాజెక్ట్‌ని ఇటీవలే అధికారికంగా ప్రకటించారు. అందులో కథానాయికగా బాలీవుడ్ భామ శ్రద్ధా కపూర్ పేరుని పరిశీలిస్తున్నట్టు సమాచారం. అల్లు అర్జున్ సినిమా అంటే పాన్ ఇండియా హంగులు ఖాయం. అందుకు తగ్గట్టుగానే నటీనటుల ఎంపిక జరుగుతోందని, ఆ లెక్కల మేరకే శ్రద్ధాకపూర్ పేరుని పరిశీలిస్తున్నారని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ఏప్రిల్‌లో అల్లు అర్జున్ పుట్టినరోజు. ఆ సందర్భంగా ఆయన సినిమాలకి సంబంధించిన పలు విషయాలు అధికారికంగా వెల్లడయ్యే అవకాశాలు ఉన్నాయి.

# వెంకీ చిత్రంలో మరో హీరో



మరోసారి సంక్రాంతికే వచ్చి, వినోదాలు పంచేందుకు వెంకటేశ్ – అనిల్ రావిపూడి సిద్ధమైనట్టు తెలుస్తోంది. ‘ఎఫ్ 2’ మొదలుకొని ‘మన శంకరవరప్రసాద్‌గారు’ వరకూ వరుసగా విజయాల్ని అందుకున్న కలయిక వీళ్లది. సంక్రాంతి పండగ ఈ ఇద్దరికీ బాగా అచ్చొచ్చింది. అందుకే మళ్లీ సంక్రాంతినే లక్ష్యంగా చేసుకుని ఈ ఇద్దరూ కలిసి సినిమా చేయబోతున్నట్టు తెలుస్తోంది. త్వరలోనే ఆ చిత్రం గురించి అధికారికంగా వివరాలు వెల్లడయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే తాజాగా ఈచిత్రం గురించి ఓ ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. ఇందులో వెంకటేశ్‌తోపాటు, మరో కథానాయకుడు కూడా ఉంటాడని సమాచారం. ఆ పాత్ర కోసం కార్తి, ఫహాద్ ఫాజిల్ తదితర పేర్లని పరిశీలిస్తున్నట్టు ప్రచారం సాగుతోంది.

# ‘మెలానియా’ డాక్యుమెంటరీ.. ప్రీమియర్ షోకు ఏఆర్ రెహమాన్



మెలానియా ట్రంప్ జీవితం ఆధారంగా తెరకెక్కిన డాక్యుమెంటరీ ‘మెలానియా’. ఈ డాక్యుమెంటరీ ప్రీమియర్‌కు ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ హాజరుకానున్నారు. హాలీవుడ్ ప్రముఖులతో పాటు ఆయన దీన్ని వీక్షించనున్నారు.వాషింగ్టన్ డీసీలో కెన్నడీ సెంటర్‌లో ‘మెలానియా’ ప్రీమియర్‌ను ప్రదర్శించనున్నారు. ఈ ప్రత్యేక షోకు సినీ, క్రీడా, రాజకీయ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరుకానున్నారు. అంతర్జాతీయ స్థాయిలో రెహమాన్‌కు ఉన్న గుర్తింపు కారణంగా ఆయనను ఆహ్వానించినట్లు తెలుస్తోంది. ఈ వేడుకకు ఆయన ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. ఈ కార్యక్రమానికి ఫిఫా అధ్యక్షుడు జియానీ ఇన్ఫాంటినో, అమెరికా సెకండ్ లేడీ ఉషా వాన్స్‌తో పాటు ట్రంప్ కేబినెట్‌కు చెందిన పలువురు సభ్యులు కూడా హాజరుకానున్నారు. బ్రెట్ రాట్నర్ దర్శకత్వంలో మెలానియా ట్రంప్ ప్రధాన పాత్రలో ఈ డాక్యుమెంటరీ రూపొందింది. ఇది జనవరి 30 నుంచి థియేటర్‌లలో అలరించనుంది. మెలానియా వ్యక్తిగత జీవితం, అధికారిక విధుల్లో ఆమె పాత్ర ఆధారంగా ఇది రూపొందింది.


# జోర్డాన్‌కు డ్రాగన్..

## ఫిబ్రవరి 5 నుంచి అక్కడ కీలక షెడ్యూల్

ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న చిత్రం శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. ‘డ్రాగన్’ అనే టైటిల్ పరిశీలనలో ఉన్న ఈ చిత్రానికి సంబంధించి తదుపరి షెడ్యూల్ జోర్డాన్ దేశంలో జరగబోతోందని సమాచారం.ఫిబ్రవరి 5 నుంచి అక్కడ కీలక షెడ్యూల్‌ను చిత్రీకరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఎన్టీఆర్ తన క్యారెక్టర్ మేకోవర్‌తో పాటు అక్కడి వాతావరణానికి అలవాటు పడేందుకు షూటింగ్‌కు రెండు రోజుల ముందే జోర్డాన్‌కు వెళుతున్నట్టు తెలుస్తోంది.ఈ హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో ఎన్టీఆర్‌కు జంటగా రుక్మిణీ వసంత్ నటిస్తోంది. ఇక ఎన్టీఆర్ వ్యక్తిత్వం, ప్రచార హక్కులకు రక్షణ కల్పిస్తూ ఢిల్లీ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఎన్టీఆర్ పేరు, ఫోటోలు, ఇమేజ్‌ను అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాల కోసం ఉపయోగించడం చట్టవిరుద్ధమని ఆదేశాలు జారీ చేసింది.




# ఇంకా సంగీతం తెలియదు.. అందుకే నేటికీ పనిచేస్తున్నా



ఇప్పటి వరకు 1541 చిత్రాలకు పాటలు, నేపథ్య సంగీతం అందించినప్పటికీ తనకు ఇంకా సంగీతం తెలియదని.. అందుకే ఇప్పటికీ తాను పనిచేస్తూనే ఉన్నానని అన్నారు ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా. ఎన్నో వేల పాటలకు ప్రాణం పోసిన ఆయన్ను ప్రతిష్ఠాత్మక పద్మపాణి అవార్డు వరించిన సంగతి తెలిసిందే. తాజాగా మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌లో జరుగుతోన్న 11వ అజంతా ఎల్లోరా అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో ఈ పురస్కారాన్ని అందుకున్నారు ఇళయరాజా. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “నేను నా 1541వ చిత్రానికి నేపథ్య సంగీతం పూర్తి చేసి ఇప్పుడే ఇక్కడికి వచ్చా. ఒక పాట లేదా ట్యూన్‌ను నేను ఎలా స్వరపరుస్తానని ప్రేక్షకులు నన్ను అడుగుతారు. నాకు సంగీతం తెలియదని వారికి చెబుతాను. అందుకే ఇప్పటికీ పనిచేస్తున్నా. నాకు సంగీతం గురించి అంతా తెలిసి ఉంటే.. నేను దానిలో ప్రావీణ్యం సంపాదించానని భావించి ఇంట్లోనే ఉండిపోయేవాణ్ని” అని అన్నారు.

# ఓటీటీలోకి ‘ది రాజాసాబ్’.. స్ట్రీమింగ్ ఎక్కడంటే!



ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో వచ్చిన ఫాంటసీ హారర్ కామెడీ చిత్రం ‘ది రాజాసాబ్’. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జియో హాట్‌స్టార్ వేదికగా ఫిబ్రవరి 6 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ మేరకు సంస్థ అధికారిక ప్రకటన చేసింది

కథేంటంటే: దేవనగర సంస్థానానికి ఒకప్పుడు జమిందారు గంగాదేవి (జరీనా వహాబ్). అంత గొప్ప నేపథ్యమున్నా తన మనవడు రాజు అలియాస్ రాజాసాబ్ (ప్రభాస్)తో కలిసి గంగమ్మగా సాధారణ జీవితం గడుపుతుంటుంది. తన నాన్నమ్మ అంటే రాజుకు ప్రాణం. వయసు ప్రభావం కారణంగా మతిమరుపు సమస్యలతో బాధపడుతూ ఉంటుంది గంగమ్మ. తనకు సంబంధించిన చాలా విషయాల్ని మరిచిపోయినా తన భర్త కనకరాజు (సంజయ్‌దత్)ని మాత్రం మరిచిపోదు. తనకు కలలో కనిపిస్తున్న తాతని ఎలాగైనా వెతికి తీసుకురమ్మని రాజాసాబ్‌ని కోరుతుంది. కానీ, కనకరాజే తనకున్న రకరకాల విద్యలతో నాన్నమ్మ, మనవడిని నర్సాపూర్ అడవిలోని రాజమహల్‌కి వచ్చేలా చేస్తాడు. ఒక దశలో ఇద్దరినీ చంపేయాలని కూడా అనుకుంటాడు. మార్మిక విద్యలెన్నో తెలిసిన కనకరాజుని రాజాసాబ్ ఎలా ఎదుర్కొన్నాడు? అసలు కనకరాజు గతమేమిటి?అతని లక్ష్యమేమిటి? రాజాసాబ్ జీవితంలోకి వచ్చిన ముగ్గురమ్మాయిలు భైరవి (మాళవిక మోహనన్), బ్లెస్సీ (నిధి అగర్వాల్) అనిత (రిద్ధి కుమార్) ఎవరు? తదితర విషయాలను సినిమా చూసి తెలుసుకోవాల్సిందే.

## పాలతోడులో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వేగుళ్ళ



**తూర్పుగోదావరి జిల్లా, మండపేట, జనవరి 30, జనసముద్రం న్యూస్ :** మండపేట మండలం పాలతోడు గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయి. కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామీణ రోడ్ల పునర్నిర్మాణమే ధ్యేయంగా అడుగులు వేస్తున్నట్లు రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు తెలిపారు. గ్రామంలో సి.సి. రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద రూ. 34.50 లక్షల కేటాయించి, గత ప్రభుత్వం గ్రామీణ రోడ్లను విస్మరించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, కూటమి ప్రభుత్వం ఆ పరిస్థితిని మారుస్తుందని వేగుళ్ళ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో నల్లమిల్లి వీర్రెడ్డి, గుడాల జయబాబు, కర్రి తాతారావుతో పాటు పలువురు కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం: ఎమ్మెల్యే ఆదిరెడ్డి



**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, జనవరి 30, జనసముద్రం న్యూస్ :** నగర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తమ కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం 40వ డివిజన్ పరిధిలోని బోడపాటి వారి వీధిలో రూ. 8 లక్షల వ్యయంతో చేపట్టనున్న 450 మీటర్ల సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇన్నర్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడమే లక్ష్యంగా నిధులను ఖర్చు చేస్తున్నామని వివరించారు. నగరంలో పార్కులను అభివృద్ధి చేసి, గ్రీనరీ పెంచడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించి ఆక్సిజన్ స్థాయిలను పెంచుతామని హామీ ఇచ్చారు. 2024 నుంచి ఇప్పటి వరకు నగరంలో సుమారు రూ. 300 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## పనుల్లో నాణ్యత పాటించాలి: ఎమ్మెల్యే గోరంట్ల



**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, జనవరి 30, జనసముద్రం న్యూస్ :** అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అధికారులను ఆదేశించారు. నగరంలోని 18, 19 డివిజన్లలో కార్పొరేషన్ నిధులు రూ. 8 లక్షలతో చేపట్టిన మ్యాన్ హోల్స్, కల్వర్టు పనులను ఆయన స్వయంగా పరిశీలించారు.
ఈ సందర్భంగా బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం స్థానిక సచివాలయాన్ని, పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే, వార్డుల్లోని ఇతర సమస్యలపై అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పందురి అప్పారావు, వాసిరెడ్డి బాబి, గొందేసి హరినాథ్ తదితర నేతలు పాల్గొన్నారు.

## రాజమండ్రిలో 'జనతా వారధి': ప్రజా సమస్యల స్వీకరణ




**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, జనవరి 30, జనసముద్రం న్యూస్ :** స్థానిక క్వారీ మార్కెట్ సమీపంలోని బీజేపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఆధ్వర్యంలో 'జనతా వారధి' కార్యక్రమం జరిగింది. ప్రజలకు, అధికారులకు మధ్య వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రతి శుక్రవారం తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి కేంద్రాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. మోడల్ కాలనీలో వీధి దీపాలు, వెలుగుబందలో మురుగు కాలువలు, కనుపూరులో సీసీ రోడ్లు, వాకతిప్పలో బ్రిడ్జి మరియు డ్రైనేజీ సమస్యలతో పాటు పెన్షన్లు, వైద్య సహాయంపై ప్రజలు వినతులు అందించారు. నిడదవోలు, రాజానగరం తదితర ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల సమస్యలపై సోము వీర్రాజు వెంటనే అధికారులతో మాట్లాడి సానుకూల హామీ ఇవ్వడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు, జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్, జనతా వారధి కన్వీనర్ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న నీరుకొండ



**తూర్పుగోదావరి జిల్లా, సీతానగరం మండలం, జనవరి 30, జనసముద్రం న్యూస్ :** సీతానగరం మండలం జాలిముడి గ్రామం నందు వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి భీష్మ ఏకాదశి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం బిజెపి రాజానగరం అసెంబ్లీ ఇంచార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో వీరన్న చౌదరిని సాల్వాతో సత్కరించి, ఆశీర్వచనం అందించారు.
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## 2027 గోదావరి పుష్కరాలపై ఎమ్మెల్యే బండారు సమీక్ష



**తూర్పుగోదావరి జిల్లా, కొత్తపేట, జనవరి 30, జనసముద్రం న్యూస్ :** రానున్న గోదావరి పుష్కరాలకు వచ్చే కోట్లాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం వాడపాలెంలో ఇరిగేషన్, దేవాదాయ శాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన వాడపల్లి, మందపల్లి, పలివెల, ర్యాలి, వానపల్లి, చింతలూరు ఆలయాల్లో భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ నిధులతో పనులు చేపట్టాలని, నూతన ఘాట్ల నిర్మాణానికి స్థలాలను గుర్తించి, పనులు వెంటనే ప్రారంభించాలని, అభివృద్ధి పనుల కోసం సిజిఎఫ్, శ్రీవాణి ట్రస్ట్ నిధులను వినియోగించుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే బండారు సూచించారు. ఈ సమావేశంలో హెడ్ వర్క్స్ ఈఈ జి. శ్రీనివాస్, దేవాదాయ శాఖ డీఈఈ ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిట్ ఛార్జ్ షీట్తో జగన్ అబద్ధాలు బట్టబయలు.

### పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జనవరి 30**
తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో జగన్ రెడ్డి చేసిన మహాపాపం సిట్ దర్యాప్తులో బట్టబయలైందని పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు తెలియజేశారు 2019-24 మధ్య రూ.235 కోట్ల విలువైన 60 లక్షల కిలోల కల్తీ నెయ్యితో స్వామివారి ప్రసాదాన్ని అపవిత్రం చేసి, ఇప్పుడు నివేదికలను వక్రీకరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. 36 మంది నిందితులతో కూడిన సీబీఐ సిట్ ఛార్జ్ షీట్ జగన్ పాపాల చిట్టాను స్పష్టం చేస్తోందని, ప్రజలను తప్పుదోవ పట్టించే వైసీపీ కుట్రలను ప్రజల్లోనే ఎండగడతామని చిరుమామిళ్ల మధుబాబు స్పష్టం చేశారు.

## ముస్తాబాద్ నవభారత్ హై స్కూల్ నందు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం.






**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**
ముస్తాబాద నవభారత్ హై స్కూల్ నందు ఈరోజు ఉదయం 11 గంటలకు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ షేక్ ఇమామ్ పాఠశాల ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ చూపించిన సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని ముఖ్యంగా రేపు చేయవలసిన పనిని ఈ రోజే చెయ్యి, అదేవిధంగా ఈరోజు చేయవలసిన పనిని ఇప్పుడే మొదలు పెట్టు అనే సిద్ధాంతం ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు.
20వ శతాబ్దంలో అంతర్జాతీయ స్థాయిలోఅతి ప్రముఖమైన వ్యక్తి గా గాంధీజీ నిలిచారని ఆయన పేర్కొన్నారు.
కొల్లాయి గట్టి, చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి, అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటి, ఆ మహాత్ముడు రవి అస్తమించనిబ్రిటిష్ సామ్రాజ్యాన్నిగడగడలాడించాడు. సత్యాగ్రహమూ, అహింస పాటించడానికి ఎంతో ధైర్యము కావాలని బోధించాడు. మహాత్ముడనీ, జాతిపిత అనీ పేరెన్నిక గన్న ఆయన ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యము సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. 1948 జనవరి 30వ తారీఖున ఢిల్లీలో బిర్లా నివాసంవద్ద ప్రార్థన సమావేశానికి వెళ్తుండగా ఆయనను నాథూరామ్ గాడ్సే అనే వ్యక్తి రివాల్వర్ తో గాంధిజీ ని కాల్చి చంపాడు. నేలకొరుగుతూ గాంధీ "హే రామ్" అన్నాడని చెబుతారు. గాంధి వర్ధంతిని అమరవీరుల దినోత్సవం గా జరుపుకుంటున్నారు
స్వాతంత్ర సంగ్రామంలో ఆయన చేపట్టిన ఆయుధాలుసత్యము అహింస మరియు సత్యాగ్రహం అని వాటి ద్వారానే స్వాతంత్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించారని పేర్కొన్నారు. ఈరోజు ఆయన జ్ఞాపకార్థం అమరవీరుల సంస్కరణ దినంగా నిర్వహించుకుంటున్నట్లు తెలియజేశారు .
ఈరోజు సరిగ్గా ఉదయం 11 గంటలకు దేశవ్యాప్తంగా సైరాన్లు మోగించి అమరవీరులకు నివాళులర్పించాలని కేంద్ర ప్రభుత్వం కూడా సూచించిందని ఆయన తెలియజేశారు.
ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి బాపూజీకి నివాళులు అర్పించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రామభద్రరాజు, రామరాజు, జయ శ్రీ, విజయలక్ష్మి,, జీవనజ్యోతి, లిల్లీ, సుభద్ర లక్ష్మీ ప్రసన్న, కరిష్మా మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## శ్రీవారి ప్రసాదం అపచారంపై వేగుళ్ళ జోగేశ్వరరావు ఆగ్రహం



**తూర్పుగోదావరి జిల్లా, మండపేట, జనవరి 30, జనసముద్రం న్యూస్ :**
గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి ప్రసాదం విషయంలో జరిగిన అపచారాలపై మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు తీవ్రంగా స్పందించారు. సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్ వాస్తవాలను బయటపెట్టడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. చుక్క పాలు లేకుండా కేవలం రసాయనాలతో కోటి 60 లక్షల కేజీల నెయ్యిని తయారు చేసి స్వామివారికి అపచారం చేశారని ధ్వజమెత్తారు. మాజీ టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ బ్యాంక్ ఖాతాల ద్వారా కోట్ల రూపాయలు చేతులు మారడం వాస్తవమని ఆరోపించారు. ఇంత పెద్ద దారుణం జరిగినా సాక్షి పత్రికలో తప్పుడు రాతలు రాయడం, మాజీ సీఎం జగన్ దీన్ని చిన్న విషయంగా కొట్టిపారేయడం దుర్మార్గమన్నారు. స్వామివారి జోలికి వెళ్లిన వారికి తగిన శిక్ష తప్పదని, వైసీపీ నేతలు చేసిన పాపం ఊరికే పోదని వేగుళ్ళ హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో టీడీపీ నాయకులు జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడి, యరగతపు బాబి, కర్రి తాతరావు, పర్వతిన వీర్రాజు, మచ్చా నాగు, పువ్వుల చిట్టిబాబు, వాసంశెట్టి సత్యనారాయణ, కొప్పిశెట్టి మాధవరావు, ముత్యాల వెంకట్రావు, బలవరెడ్డి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసం దేవుడిని వదలని కూటమి: మార్గాని భరత్



**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, జనవరి 30, జనసముద్రం న్యూస్ :**
రాజమండ్రిలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాజీ ఎంపీ మార్గాని భరత్, కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని వివాదాల్లోకి లాగడం అత్యంత హేయమని మండిపడ్డారు.
తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలవలేదని470పేజీల సిట్ నివేదికలో స్పష్టమైందని, అయినప్పటికీ కూటమి నేతలు అసత్య ప్రచారాలు చేస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. తప్పుడు ప్రచారాలతో భక్తుల మనోభావాలను గాయపరిచినందుకు చంద్రబాబు, పవన్, లోకేష్ ముగ్గురూ తిరుమల స్వామి వారికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. హిందూ ధర్మాన్ని ఇంతలా అవహేళన చేస్తున్నా హిందూ సంఘాలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ఆయన ప్రశ్నించారు. అన్నవరం ప్రసాదం కౌంటర్లో ఎలుకలు తిరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, పాలనలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు.


## ఏపీలో నాలుగు కొత్త విమానాశ్రయాలు.. తాడేపల్లిగూడెంపై కేంద్రం కీలక ప్రకటన"

**తాడేపల్లిగూడెం ( జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**
తాడేపల్లిగూడెంలో కొత్త విమానాశ్రయం ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం ప్రతిపాదన అధ్యయనం చేయాలని ఏఏఐని కోరినట్లు తెలిపిన కేంద్ర మంత్రి
పరిశీలనలో ఉన్న కుప్పం, శ్రీకాకుళం, ఒంగోలు ఎయిర్పోర్టుల ప్రతిపాదనలు
రాజమండ్రి ఎయిర్పోర్ట్ కార్గో టెర్మినల్ సామర్థ్యం వినియోగం కావట్లేదని వెల్లడి
ఏపీలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటు దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. తాడేపల్లిగూడెంలో కొత్త ఎయిర్పోర్ట్ ఏర్పాటు అవకాశాలపై అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లు కేంద్రం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయమంత్రి మురళీధర్ మోహోల్ సమాధానమిచ్చారు.
ఈ నెలలోనే ఏపీ ప్రభుత్వం నుంచి ఈ అభ్యర్థన అందిందని, విమానాశ్రయానికి అవసరమైన స్థల వివరాలను కూడా ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ)కు అందజేసిందని ఆయన వివరించారు.
ఇదిలాఉంటే.. రాష్ట్రంలోని మరో మూడు ప్రాంతాల్లో విమానాశ్రయాల ఏర్పాటుకు సంబంధించి ప్రాథమిక అధ్యయనాలు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి తెలిపారు. కుప్పం, శ్రీకాకుళం, ఒంగోలులో ఎయిర్పోర్టుల నిర్మాణానికి ఏఏఐ ఇప్పటికే అధ్యయనం పూర్తి చేసిందన్నారు. ఈ మూడు విమానాశ్రయాల నిర్మాణానికి అవసరమైన భూమి అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 'గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్పోర్ట్స్' విధానం కింద పౌరవిమానయాన శాఖకు ప్రతిపాదనలు పంపిందని, అవి ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయని మురళీధర్ మోహోల్ పేర్కొన్నారు.
మరోవైపు రాజమండ్రి ఎయిర్పోర్టులోని కార్గో టెర్మినల్ పూర్తిస్థాయిలో వినియోగంలో లేదని కేంద్రం స్పష్టం చేసింది. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ప్రశ్నకు మంత్రి బదులిస్తూ.. ఏటా 17,200 టన్నుల సామర్థ్యం ఉన్న ఈ టెర్మినల్ నుంచి 2024-25లో కేవలం 25 టన్నుల సరుకు మాత్రమే రవాణా అయిందని (0.15% వినియోగం) తెలిపారు. ఈ కారణంగా అక్కడ అదనపు కార్గో సౌకర్యాలు కల్పించే ఆలోచన లేదన్నారు.
ఏపీలో భారీగా పెరిగిన టోల్ ట్యాక్స్ వసూళ్లు
ఇదే సమయంలో ఏపీలో టోల్ ట్యాక్స్ వసూళ్లు గణనీయంగా పెరిగాయని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లోక్‌సభలో వెల్లడించారు. రాష్ట్రంలో 2023లో రూ.3,402 కోట్లు, 2024లో రూ.3,495 కోట్లు వసూలు కాగా, 2025లో ఆ వసూళ్లు రూ.4,126 కోట్లకు చేరినట్లు ఆయన తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలి:- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

### మహల్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్







**జనసముద్రం న్యూస్ , మదనపల్లి (కలికిరి/పీలేరు), జనవరి 30:**
ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు.
శుక్రవారం ఉదయం కలికిరి మండలం మహల్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్... ఆసుపత్రికి సంబంధించిన ఓపి రిజిస్టర్, డిస్పెన్సరీ రిజిస్టర్ తదితర రిజిస్టర్ లను పరిశీలించి ఆసుపత్రి సిబ్బందిని పలు ప్రశ్నలు అడిగారు. చిన్న పిల్లలకు టీకాలు ఎప్పుడు ఎప్పుడు వేస్తున్నారు ఎలా వేస్తున్నారు వంటి ప్రశ్నలు అడిగారు. చిన్న పిల్లలకు వేసే టీకాలపై ప్రజలలో అవగాహన కల్పిస్తున్నారా లేదా టీకాలు వేసే తేదీలపై ప్రజలకు ముందుగానే తెలియజేస్తున్నారా లేదా వంటి ప్రశ్నలను ఆసుపత్రి సిబ్బందిని అడిగారు.
సిబ్బంది కొరత ఏమైనా ఉంటే వెంటనే ప్రభుత్వానికి నివేదిక పంపి పూర్తిస్థాయిలో సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆపరేషన్ థియేటర్ను పరిశీలించి ప్రజలకు అన్ని రకాల వసతులు ఉండాలని, ప్రజలు ఎటువంటి ఇబ్బంది పడకుండా ఆపరేషన్ జరిగేలా చూడాలన్నారు. స్త్రీలలో రక్తహీనత లేకుండా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈనెల నేటి వరకు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన ప్రసవాలపై సిబ్బందిని అడిగి ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరగాలని ఆదేశించారు. ఆసుపత్రిలో వసతులు బాగా ఉండాలని, పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# చింతలపూడి తహసిల్దార్ ఆధ్వర్యంలోఘనంగా పౌర హక్కుల దినోత్సవం.

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జనవరి 30**

చింతలపూడి సచివాలయం 4 బట్టువారిగూడెం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని తహసిల్దార్ డి. ప్రమద్వర ఆధ్వర్యంలో జరిపారు.
ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ...
పౌర హక్కులు అనగా జాతి, లింగం, దేశం, మతం వంటి బేధాలు లేకుండా ప్రతి మనిషికి సంక్రమించే హక్కులు, స్వేచ్ఛలే పౌర హక్కులని ఆమె అన్నారు.
ఇవి ప్రతి వ్యక్తి గౌరవంగా, స్వేచ్ఛగా జీవించడానికి అవసరమైన హక్కు, విద్యా, పని, ఆరోగ్య హక్కులు అని, హింస, బానిసత్వం, చిత్రహింసల నుండి రక్షణ, భావ ప్రకటన స్వేచ్ఛ, సమానత్వం కలిగి ఉంటాయని ఆమె అన్నారు. ప్రభుత్వాలు వీటిని రక్షించాలని, వీటిని ఉల్లంఘించకూడదని ఆమె బోధించారు.
అనంతరం తాహిసిల్దార్, డిప్యూటీ తాహిసిల్దార్ షేక్. షకీలున్నీస మరియు రెవిన్యూ సిబ్బందితో పాటు




సచివాలయం 4 బట్టువారిగూడెం గ్రామ ప్రజలతో సహా పంక్తి విందుని ఏర్పాటు చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ సెక్రెటరీ దార. వీరేంద్ర, దార.వెంకటేశ్వరరావు, దార.రామకృష్ణ, తాడేపల్లి. గాబ్రియేల్, సరిపల్లి. సుగుణరావు, కస్సే.నాగేశ్వరరావు మరియు గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడి గాంధీ బొమ్మ సెంటర్లో గాంధీ వర్ధంతి కార్యక్రమం మానవతా ఆధ్వర్యంలో




**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జనవరి 30**

ఈ కార్యక్రమానికి విశ్రాంతి ఉపాధ్యాయుల వారు తెరేసమ్మ గాంధీ పూలమాల వెయ్యగా సూర్య కుమార్ గాంధీ యొక్క విధి విధానాలను ఆయన యొక్క ఉప్పు సత్యాగ్రహం గురించి క్విట్ ఇండియా ఉద్యమాన్ని గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి మానవతా చైర్మన్ ఆర్నేపల్లి అప్పారావు అధ్యక్షత వహించగా మానవతా డైరెక్టర్ అన్నవరపు రాజారావు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి మానవతా కోశాధికారి జల్లిపల్లి విశ్వేశ్వర రావు డాక్టర్ చెలికాని వెంకటేశ్వరరావు , తూము విజయ్ కుమార్ ముక్కు అప్పారావు మాస్టారు శేషగిరి తాటి అప్పారావు , తిరుమలి రామారావు సురేంద్ర అశోక్ సుభాని మొదలగు వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఇట్లు ఆర్నేపల్లి అప్పారావు చింతలపూడి మానవత

# గాంధీజీకి అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి ఘన నివాళి

**తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి,**
**జనవరి 30,జనసముద్రం న్యూస్ :**

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని అనపర్తి గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఘనంగా నివాళు లర్పించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ గాంధీజీదేశానికిచేసినసేవలను వారు స్మరించుకున్నారు.
ఈ కార్యక్రమంలో యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పార్టీ కోసం కష్టపడి పనిచేసేవారికి తగిన గుర్తింపు వైయస్ జగన్




**తాడేపల్లిగూడెం: (జన సముద్రం న్యూస్) :**

పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన నివాసంలో తాడేపల్లిగూడెం 31 వ వార్డు వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు లంకా రాజశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డిని కలవడం చాలా సంతోషకరమని ఆయన మాట్లాడే తీరు ఎంతో సంతృప్తినిచ్చిందని పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని, రానున్న రోజుల్లో తాడేపల్లిగూడెంలో వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేయాలని రాబోయే రోజులలో మన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కండెల్లి రాజేష్ తనతో ఉన్నారని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మదనపల్లిలో ఉదయాన్నే రోడ్డు ప్రమాదం: వ్యక్తి స్పాట్ డెడ్

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 30 జనవరి:**

అన్నమయ్య జిల్లా, మదనపల్లిలో ఉదయాన్నే రోడ్డు ప్రమాదం జరిగి ఓ వ్యక్తి అక్కడి కక్కడే దుర్మరణం చెందాడు. తాలూకా పోలీసుల కథనం.. మదనపల్లి మండలం, పుంగునూరు రోడ్డులోని, వలసపల్లి నవోదయ స్కూల్ వద్ద శుక్రవారం ఉదయం గుర్తుతెలియని వాహనం ఢీకొని గుతెలియని వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. చనిపోయిన వ్యక్తికి సుమారు 45 ఏళ్ల వయస్సు ఉంటుందన్నారు. మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# ..చీడూరు క్రీడాకారులకు వాలీబాల్ కిట్ అందజేసిన ఏపి స్పోర్ట్స్ అధారిటీ డైరెక్టర్ కొవ్వాసు




**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్, జనవరి 30,**

ఏలూరు జిల్లా, పోలవరం మండలం, చేగొండపల్లి గ్రామంలో శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి కార్యాలయంలో చీడూరు గ్రామానికి చెందిన క్రీడాకారులకు వాలీబాల్ కిట్ ను ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి క్రీడాకారులకు వాలీబాల్ కిట్ ను అందజేశారు.ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ... దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని, యువత తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. క్రీడా నైపుణ్యంతో క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని తెలిపారు.యువత అనుకున్న రంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆమె ఆశించారు. క్రీడాకారులకు తనవంతు పూర్తి సహకారం అందిస్తానని ఆమె వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో చీడూరు, క్రీడాకారులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ కెమెరా 'కన్ను' పడింది.. పేకాటరాయుళ్ల ఆట కట్టింది..!

- **ముదివేడు వద్ద పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి.**
- **సాంకేతికతను జోడించి నిందితులను పట్టుకున్న పోలీసులు.**
- **ఏడుగురు అరెస్ట్.. నగదు, వాహనం స్వాధీనం.**

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 30:**

జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు ఉక్కుపాదం మోపుతున్నారు. ఇందులో భాగంగా, అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తూ పేకాట శిబిరాలను అరికట్టాలని ఇచ్చిన ఆదేశాల మేరకు ముదివేడు పోలీసులు ఘన విజయం సాధించారు.
ముదివేడు మండలం, అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ దగ్గర ఉన్న హెచ్.పి పెట్రోల్ బంక్ వెనుక వైపున్న దట్టమైన పొదల్లో కొందరు వ్యక్తులు రహస్యంగా పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. నిందితులు తప్పించుకోకుండా ఉండేందుకు పోలీసులు డ్రోన్ సాంకేతికతను రంగంలోకి దించారు.
డ్రోన్ సహాయంతో పేకాట ఆడుతున్న ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, నిఘా ఉంచిన పోలీసులు



ఒక్కసారిగా మెరుపు దాడి చేశారు. డ్రోన్ తమను వెంబడిస్తుండటంతో ఎక్కడికీ పారిపోలేక ఏడుగురు నిందితులు పోలీసులకు చిక్కారు.
స్వాధీనం చేసుకున్న వస్తువులు

1. నగదు: రూ. 10,500/-
2. ద్విచక్ర వాహనం: 01
3. సెల్ ఫోన్లు: 04
4. 52 పేక ముక్కల సెట్: 01

ఈ ఘటనపై ముదివేడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు మదనపల్లి రూరల్ ఇన్స్పెక్టర్ యం.రవినాయక్ తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ మాట్లాడుతూ.. "జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు మేము కట్టుబడి ఉన్నాము. ముఖ్యంగా పేకాట, క్రికెట్



బెట్టింగ్ వంటి వ్యసనాల వల్ల సామాన్య కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయి.
టెక్నాలజీనిఉపయోగించి నేరస్తుల ఆట కట్టించడంలో రాజీ పడబోము. డ్రోన్ నిఘా ద్వారా ప్రతి అంగుళాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాము. ఇప్పటికైనా ఇటువంటి పనులు మానుకోకపోతే కఠిన చర్యలు తప్పవు. ప్రజలు కూడా తమ చుట్టుపక్కల ఏదైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించి జిల్లా అభివృద్ధికి సహకరించాలి." అని పిలుపునిచ్చారు.
జిల్లాలో జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా విడిచిపెట్టే ప్రసక్తి లేదని, నిరంతరం నిఘా కొనసాగుతుందని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

# గూడెం వైసీపీలో జోష్.

- **కార్యకర్తలకు ఉత్సాహం నింపిన వడ్డీ.....**
- **ప్రతి ఒక్కరిని పలకరింపు... వారిలో పులకరింపు**
- **ఆర్తనాధులకు అండగా నిలుస్తూ... చేతనైన ఆర్థిక సాయం**

**జనసముద్రం న్యూస్, జనవరి 30:**

""తాడేపల్లిగూడెం నియోజవర్గ వైసీపీలో నూతన ఉత్సాహం నెలకుంది. సార్వత్రిక ఎన్నికలలో వైసిపి ఓటమి తర్వాత కార్యకర్తలు బలహీనపడ్డారు. నిన్నటి వరకు నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న పూర్వ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ కార్యకర్తలు కొంత దూరంగా ఉన్నారు. నియోజవర్గ స్థాయిలో దిగి శ్రేణి నాయకులు నుండి వ్యతిరేకత భావం వ్యక్తం కావడంతో ఆ పార్టీ కార్యకర్తలు చాలామంది డీలపడ్డారు. ఆ సమయంలో నేనున్నాను అంటూ వైసిపి రాష్ట్ర ఆక్వా వైస్ చైర్మన్ వడ్డీ రఘురాం కార్యకర్తలకు భరోసానిచ్చి అండగా నిలబడ్డారు. నియోజవర్గపరిస్థితులనుగమనించిన అధినాయకత్వం నియోజకవర్గ ఇన్చార్జి గా వడ్డీ రఘురాంను ప్రకటించింది. వడ్డీ నేతృత్వంలో పెట్టిన తొలి సమావేశం విజయం కావడంతో తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో అప్పుడే ఎన్నికలు వచ్చాయని సందడి కార్యకర్తలలో నెలకొంది. అదే ఊపును కొనసాగిస్తూ కార్యకర్తలలో ఆత్మ విశ్వాసం నింపే విధంగా మండల స్థాయిలో కార్యకర్తల సమావేశాలు ఏర్పాటుచేస్తూవారిలోఆత్మవిశ్వాసాన్ని నింపుతున్నారు.




సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు వచ్చిన గూడెంలో వైసీపీ జెండా ఎగరవేస్తామంటూ అధినాయకులతో పాటు కార్యకర్తలు ధీమ వ్యక్తం చేస్తున్నారు. నియోజవర్గంలో ప్రతి కార్యకర్త ఇంట వైసీపీ జెండా రెపరెపలాడుతుంది. ప్రతి దిగువ శ్రేణి నాయకులు రఘు రాముడే మా నాయకుడు అంటూ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన విజయం తమదేనంటూ ఘంట పదంగా చెబుతున్నారు. వారిలో ఊపు చూస్తుంటే గూడెంలో మళ్లీ ఫ్యాన్ గాలి వీస్తుందని ఆ పార్టీ నాయకులు చెప్తున్నారు."

**మారంపూడి ఏసు....**

తాడేపల్లిగూడెం వైసీపీలో నూతన ఉత్సాహం నెలకుంది. నిన్నటి వరకు కొంత డీలపడ్డ నాయకత్వం మళ్లీ ఊపిరి పీల్చుకుంది. నియోజకవర్గ ఇన్చార్జ్ వడ్డీ నాయకత్వంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ సమావేశం విజయవంతం కావడంతో కార్యకర్తలను కేరింతలు మొదలయ్యాయి.
వారిలో ఇదే ఊపును కొనసాగించే విధంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో సమావేశాలు పెట్టి అప్పుడే ఎన్నికల వాతావరణాన్ని తీసుకొచ్చే విధంగా వడ్డీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. నియోజవర్గంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా నేను ఉన్నాను అంటూ భరోసానిస్తూ తగిన సాయం చేయడంలో ముందున్నారు. ఆపదలో ఉన్నవారు ఏ పార్టీ వారైనా వారిని పలకరించి తగిన సాయం చేయడంతోవారిఆత్మనుబంధాన్నిఅందుకుంటున్నారు. పార్టీలు ఏదైనా వ్యక్తిగతంగా వడ్డీ కి అభిమానులుగా మారుతున్నారు. తన ఇంటికి వచ్చిన కార్యకర్తలను ఆయన పలకరించే విధానంతో వారిలో పులకరింపు మొదలవుతుంది. నాయకుడంటే ఇలా ఉండాలి... భవిష్యత్తు నాయకుడు వడ్డీ అనే భావన అందరిలో కలగజేస్తుంది. ఇప్పటివరకు కొంతమంది దిగు శ్రేణి నాయకులు కొట్టు వెంట నడుస్తున్న మొన్నటి జరిగిన నియోజకవర్గస్థాయి సమావేశం చూసి వారు కూడా రఘురామ్‌వెంట నడిచేందుకు నడుము బిగిస్తున్నారు. వారి విధానం చూస్తుంటే నియోజవర్గ స్థాయిలో వైసీపీని మరింత బలోపేతం చేసి రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గాలి వీచేలా వ్యూహ రచన చేస్తున్నారు.
ఎన్నికలు వచ్చేవరకు కార్యకర్తలకు అండగా నిలుస్తూ వారిలో విశ్వాసాన్ని నింపుతున్నారు.. ఈ విధానాన్ని చూస్తుంటే రాను ఎన్నికల్లో విజయం రఘురాముడినీ వరిస్తుందా అనే భావన అందరిలో కలగజేస్తుంది.

# ఒంటిమిట్ట భవిత సెంటర్‌లో ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి ఉత్సవాలు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి30:**

ఒంటిమిట్ట భవిత సెంటర్‌లో శుక్రవారం లూయిస్ బ్రెయిలీ జయంతి ఉత్సవాలు భావోద్వేగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి మండల విద్యాశాఖ అధికారి -2 డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన చీకటి సూర్యుడు లూయిస్ బ్రెయిలీ" అని పేర్కొన్నారు. బ్రెయిలీ లిపి ద్వారా చూపు లేని వారికి విద్యా వెలుగులు అందాయని, సమాజంలో గౌరవప్రదమైన స్థానం పొందేందుకు ఇది ఎంతో తోడ్పడిందని తెలిపారు.
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంసీ రవీంద్ర మాట్లాడుతూ, చూపు లేకపోయినా విద్యార్థులు నిరాశ చెందకుండా ఆత్మవిశ్వాసంతో ప్రతి రంగంలోనూ



రాణిస్తున్నారని అభినందించారు.
రిటైర్డ్ పి.ఈ.టి. టీచర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ, పిల్లలను ప్రతిరోజూ పాఠశాలకు పంపించడం ద్వారా వారు జీవితంలో ఏదో ఒక రంగంలో రాణిస్తారని అన్నారు. ఈ సందర్భంగా భవిత సెంటర్‌లో చదువుతున్న విద్యార్థుల కోసం రూ.7,000 విలువ గల అల్ట్రాసౌండ్ యంత్రాన్ని బహుకరించారు.
కార్యక్రమంలో దివ్యాంగుల టీచర్లు సిద్ధయ్య , హరినాథ్ రెడ్డి టీచర్, రిటైర్డ్ పి.ఈ.టి. లక్ష్మీదేవి,



హైస్కూల్ హెచ్ఎం, దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బయ్యలను మిమెంటోలు, శాలువాలతో సత్కరించారు.
ఈ కార్యక్రమంలో భవిత స్కూల్ టీచర్లు గంగులప్ప , మమతా , ఆయాలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. చివరగా లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు చాక్లెట్లు పంచి ఉత్సవాలను ముగించారు.

# కారంపూడి లో ఘనంగా జరిగిన మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం

**నివాళులర్పించిన వాసవి జాగృతి క్లబ్ నాయకులు భవిరిశెట్టి రామారావు**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**కారంపూడి, జనవరి 30:**

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర వామ్ మహాసభ, వాసవి జాగృతి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీ విగ్రహానికి, పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలదండలు వేసి కొబ్బరికాయలు కొట్టి నివాళులర్పించారు.
ఇంటర్నేషనల్ వాసవి జాగృతి క్లబ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ భవిరిశెట్టి రామారావు, క్లబ్ అధ్యక్షులు కరాలపాటి ఆదినారాయణ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ ఆశయాలను కొనియాడారు సత్యం, అహింస సిద్ధాంతాలతో బ్రిటిష్ పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యంసాధించిన జాతిపిత అని దక్షిణాఫ్రికాలో వర్ణవివక్షకు వ్యతిరేకంగా పోరాడి, భారత్‌కు తిరిగొచ్చాక సహాయ నిరాకరణ, సత్యాగ్రహం, ఉప్పు సత్యాగ్రహం (దండ యాత్ర) వంటి ఉద్యమాల ద్వారా ప్రజలను ఉత్తేజపరిచారని వారు అన్నారు.
ఈకార్యక్రమంలో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తాహసిల్దార్ కు వినతి

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 30:**

ఏపీ ఎస్ టి యు ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తాహసిల్దార్ దామోదర్ రెడ్డి కి శుక్రవారంఉపాధ్యాయులు వినతి పత్రం సమర్పించారు.
పి ఆర్ సి కమిటీ ఏర్పాటు, 30% ఐ ,ఆర్.శాతం మంజూరు, నాలుగు డీఏ బకాయిలు చెల్లింపు, సిపిఎస్ రద్దు, 34000 కోట్ల పెండింగ్ బకాయిల చెల్లింపు,తదితర మేనిఫెస్టో హామీల అమలు కోరుతూ శ ఒంటిమిట్ట మండల తహసిల్దార్ దామోదర్ రెడ్డి కు ఏపీ ఎస్ టి యు ఒంటిమిట్ట ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు మండల అధ్యక్షులు మస్తాన్ బాబు, ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, సిపిఎస్ కన్వీనర్ హరినాథ్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ పెంచలయ్య, మరియు మహిళా ఉపాధ్యాయులు & ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మదనపల్లి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో రామసముద్రం మండలంలో వైసిపి రచ్చబండ కార్యక్రమం

**- గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతం... కష్టపడే ప్రతి ఒక్కరికి జగన్ 2.0 లో గుర్తింపు -- 2029 లో జగన్మోహన్ రెడ్డి సిఎం కావడం ఖాయం.**
**- 30 సంవత్సరాలు వైసిపి అధికారంలో వుండే విధంగా గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం చేయాలి- నిషార్ అహ్మద్**




**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 30 జనవరి:-**
వైయస్సార్ సిపి బలోపేతం చేయడానికి, సంస్థాగత నిర్మాణం, కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇచ్చే విధంగా వైయస్సార్ సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రణాళిక ప్రకారం సంస్థాగత కమిటీల ఏర్పాటు చేపట్టారని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. శుక్రవారం మదనపల్లె నియోజకవర్గం రామసముద్రం మండలం ఎలవానెల్లూరు, రామసముద్రంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ గ్రామస్థాయి కమిటీల ఏర్పాటు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచన విధానం, పార్టీ బలోపేతం చేయడానికి తీసుకున్న చర్యలను నాయకులు, కార్యకర్తలతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ సంస్థాగతంగా బలహీనంగా వుండటం, వాలంటీర్లపై ఆధారపడటమే ఓటమికి కారణంగా వివరించారు. ఓటమి అనంతరం జగన్మోహన్ రెడ్డి పార్టీ మేధావులతో చర్చించడం, వారి సూచనలు సలహాలు తీసుకున్న తర్వాత రచ్చబండ కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతం చేయడానికి సైన్యం లాంటి చూరుకైన కార్యకర్తలతో కమిటీలు ఏర్పాటు చేయడానికికార్యచరణరూపొందించారనివివరించారు. గ్రామ స్థాయిలో పార్టీ బలంగా వుండడానికి కష్టపడిన కార్యకర్తలను గుర్తించి, వారికి భాధ్యతలు అప్పగించే దిశగా గ్రామస్థాయిలో సమావేశమై కమిటీల ఏర్పాటు చేయడం జరుగుతోందని వెల్లడించారు. పదవి అలంకార ప్రాయం కాదని కష్టపడి పనిచేసే విధంగా వుండాలని సూచించారు. మళ్ళీ జగన్మోహన్ రెడ్డి సిఎం కావడం ఖాయమని అందుకు పార్టీ బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్యచరణరూపొందించడంజరిగిందనివివరించారు. పునాదులు గట్టిగా వున్నప్పుడే పార్టీ బలంగా వుంటుందనే విషయాన్ని స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి సిఎం అయితే మరో 30 సంవత్సరాల పాటు పశ్చిమ బెంగాల్, ఒరిస్సా లాగా వుండే విధంగా ప్రణాళిక ప్రకారం పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టడం జరుగుతోందని వెల్లడించారు. ఈ సారి గెలుపు చరిత్ర సృష్టించే విధంగా 1, 2 స్థానాలలో నిలచే పార్టీలకు గ్యాప్ చాలా ఎక్కువ వుంటుందనే విషయాన్ని స్పష్టంగా వివరించారు. కమిటీలలో 90 మంది నాయకులు, కార్యకర్తలు వుంటారని వారందరికీ గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కమిటీ సూచనలు ప్రకారం గ్రామస్థాయిలో అభివృద్ధి, సంక్షేమ పధకాలు అమలు జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యేలు సైతం గ్రామస్థాయి కమిటీల సూచనల మేరకు పని చేసే విధానాన్ని రూపొందించారని, ఇందుకు అనుగుణంగా కమిటీల ఏర్పాటు చేయడం జరుగుతోందని వెల్లడించారు. గ్రామ కమిటీ కార్డు ఒక వరం అన్నారు. కార్డు వున్న వారికి వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత అధిక ప్రధాన్యత వుంటుందని, కార్యాలయాలలో ఏదైనా పని మీద వెళ్ళినప్పుడు అధికారులు రాచ మర్యాదలతో పని చేస్తారని అన్నారు. జగన్ 2.0 లో కార్యకర్తకు పెద్దపీట వేస్తారని ప్రకటించారు. ముఖ్యంగా నేటి సంస్థాగత నిర్మాణం తరువాత వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీ మారి వచ్చే వలస పక్షులకు చెక్ పెట్టడం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇప్పుడు పార్టీ కోసం నిలబడే నాయకులు, కార్యకర్తలు ఎప్పుడూ పార్టీ వెంటా వుంటారని, వారే పార్టీ గెలుపు నిర్ణేతలు అని స్పష్టం చేశారు. కార్డు అలంకారం కాదని, గ్రామ స్థాయి నుంచి, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ఏ కార్యక్రమం జరిగిన కలసి రావడం ముఖ్య ఉద్దేశం అన్నారు. అందరూ కలసి వుంటే కూటమి ప్రభుత్వం పెట్టే ఏరకమైన ఇబ్బందులు నిలబడవని అన్నారు. కూటమి ప్రభుత్వం అక్రమ కేసులతో ఇబ్బందులు పెట్టడం జరుగుతోందని అన్నారు. ముఖ్యంగా పవిత్రమైన తిరుమల శ్రీవారి లడ్డు విషయంలో వైసిపి పైన జరిగిన దుష్ప్రచారం అంత,ఇంత కాదన్నారు. ముస్లింలు సైతం కళ్ళుకు అద్దుకుని తినే ప్రసాదం పైన నిందలు వేసిన సిఎం చంద్రబాబునాయుడు పదవి కోసం ఇలా దిగజారుడు రాజకీయలు చేయడం సిగ్గుచేటు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్ రెడ్డి అందరికి అండగా వున్నారని వివరించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేయడం, గతంలో పని చేసి ప్రస్తుతం సైలెంట్ గా వున్న వారిని తిరిగి పార్టీ కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయడానికి పార్టీ మండల, గ్రామ పంచాయతీ స్థాయిలో అబ్జర్వర్లలను నియమించారని వివరించారు. పత్రి ఒక్కరూ కలసి వచ్చి పార్టీ బలోపేతంలో భాగస్వామ్యాలు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామసముద్రం మండల పరిశీలకులు తట్టి శ్రీనివాసులు రెడ్డి, మండల కన్వీనర్ కేశవరెడ్డి, ఎంపీపీ రమణారెడ్డి, కృష్ణప్ప మండల వైస్ కన్వీనర్, సర్పంచ్ రెడ్డప్ప నాయుడు, గవ్వన్న సర్పంచ్, ఆనంద్ సర్పంచ్, భాస్కర్, తిమ్మయ్య, వైసీపీ సీనియర్ నాయకులు ఇర్ఫాన్ ఖాన్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మాధవ రెడ్డి, చిప్పలి మల్లికార్జున్ రెడ్డి, ఈశ్వర్ నాయక్, బాలాజీ నాయక్, తట్టి రెడ్డశేఖర్ రెడ్డి, చలపతి, రమేష్ , సర్దార్, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన జంతు సంక్షేమ పక్షోత్సవాలు ఎనికేపాడులో పూర్ణచంద్ర ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం





**ఎనికేపాడు, జనవరి 30 (జనసముద్రం ప్రతినిధి సురేష్ )**
రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన 'జంతు సంక్షేమ పక్షోత్సవాలు' నేటితో ముగిశాయి. ఇందులో భాగంగా ఎన్టీఆర్ జిల్లా ఎనికేపాడులో సర్పంచ్ పూర్ణచంద్ర ఆధ్వర్యంలో పశువులకు ఉచిత వైద్య సేవలు అందించారు. పక్షోత్సవాల ముగింపు సందర్భంగా పూర్ణచంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. అలాగే నట్టల నివారణ మందుల పంపిణీ మరియు కృత్రిమ గర్భధారణ వంటి సేవలను రైతులకు ఉచితంగా అందించారు.

**ఈ సందర్భంగా పూర్ణచంద్ర మాట్లాడుతూ..**
ప్రభుత్వం పశుపోషకుల ఆర్థికాభివృద్ధికి కట్టుబడి ఉందని, రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో పశుపోషణ చేపట్టాలని కోరారు. పశుగ్రాసం సాగు, పశువుల బీమా వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. మూగజీవాల పట్ల క్రూరత్వాన్ని అరికట్టాలని, వాటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పశు సంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మార్గదర్శకత్వంలో పశువుల ఆరోగ్యం కోసం ఈ కార్యక్రమాలునిర్వహిస్తున్నట్లుఅధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆర్యవైశ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కారంపూడి ఆర్యవైశ్యులు

**- "మేమున్నాం" అంటూ ముందుకు వచ్చిన ఆర్యవైశ్య యువత**
**- ఆర్యవైశ్యులు అందరి సహాయంతో 51,116 అందజేత**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, జనవరి 30;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద తడికమల్ల రవికుమార్ అనే పేద ఆర్యవైశ్యుడు గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య ,ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారిదిబాగా పేద ఆర్యవైశ్య కుటుంబం. కారంపూడి ఆర్యవైశ్యులు అందరం కలిసి మీకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.
వీరికి అండగా ఉండాలని ఉద్దేశంతో శుక్రవారం వారి కుటుంబానికి 51,116 రూపాయలు ఆర్యవైశ్యులుఅందరూకలిసి నగదును అందజేశారు.



దీనిలో ప్రధాన పాత్ర పోషించిన కారంపూడి ఆర్యవైశ్య యువజన నాయకులు. వీరికి ప్రత్యేక అభినందనలు తెలిపిన మండల ప్రజలు. తడకమళ్ళ రవికుమార్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. మేము ఆర్యవైశ్యులకి ఋణపడి ఉంటామని మాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ చేతులు జోడించి నమస్కరిస్తున్నామని వారు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం మాజీ అధ్యక్షులు చీతిరాల వెంకట కోటేశ్వరరావు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎస్ పి ఆర్ కృష్ణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు సముద్రాల పవన్ సాయి తూర్పుగోదావరి జిల్లా పోలీస్ షార్ట్ ఫిల్మ్ పోటీలు: 'ఆపరేషన్1972'కు ప్రథమ బహుమతి ఆర్యవైశ్య పెద్దలు కొల్లా సాంబశివరావు,కొలిశెట్టి మల్లికార్జునరావు ,ఊటుకూరి రాము, ఆతుకూరి గోపి ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు కొత్త అశోక్,సిందిరి మని, చింతా అనిల్, వెచ్చ నవీన్, బచ్చు వెంకటేష్, సురే నాగేశ్వరరావు, బొగ్గవరపు సాయి సుధీర్, మండలఆర్యవైశ్య సంఘం మరియు ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తూర్పుగోదావరి జిల్లా పోలీస్ షార్ట్ ఫిల్మ్ పోటీలు: 'ఆపరేషన్1972'కు ప్రథమ బహుమతి



**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, జనవరి 30, జనసముద్రం న్యూస్ :**
సమాజంలో అవగాహన కల్పించే లక్ష్యంతో తూర్పుగోదావరి జిల్లా పోలీసు శాఖ నిర్వహించిన షార్ట్ ఫిల్మ్ పోటీలకు విశేష స్పందన లభించింది. సైబర్ క్రైమ్, యాంటీ డ్రగ్స్, మహిళా & శిశు రక్షణ అనే మూడు విభాగాల్లో జరిగిన ఈ పోటీల్లో మొత్తం 93 ఎంట్రీలు వచ్చాయి. యాంటీ డ్రగ్ విభాగంలో జర్నలిస్ట్ సత్య నిర్మించిన 'ఆపరేషన్1972' లఘుచిత్రం ప్రథమ బహుమతి రూ 10వేలు కైవసం చేసుకుంది. మొత్తం 93 చిత్రాల్లో 27 చిత్రాలను ప్రాథమికంగా ఎంపిక చేయగా, ఫైనల్‌లో 12 చిత్రాలు విజేతలుగా నిలిచాయి. విజేతలకు జిల్లా ఎస్పీ నర్సింహ కిషోర్ చేతుల మీదుగా నగదు పురస్కారాలు, మెమెంటోలు అందజేశారు.
సృజనాత్మకత ద్వారా సామాజిక మార్పు సాధ్యమని, ఈ చిత్రాలను ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఉపయోగిస్తామని ఎస్పీ తెలిపారు.
ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాచర్ల న్యాయ స్థానం పరిధిలో జరిగిన న్యాయ అవగాహన సదస్సు




**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 30;**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారం వీర పరివార్ సహాయత యోజన 2025 పైన మాజీ సైనికులకు వారి కుటుంబ సభ్యులకు మరియు ప్రస్తుత సైనికుల కుటుంబీకులకు న్యాయ అవగాహన సదస్సును మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ మాచర్ల న్యాయస్థాన ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. దేశ రక్షణ కోసం తమ ప్రాణాలకు తెగించి పోరాడుతున్న సైనికులకు వారి కుటుంబ సభ్యులకు మరియు మాజీ సైనికులకు వారి కుటుంబ సభ్యులకు వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు వారి సంక్షేమానికి ఉద్దేశించిన పథకాలపై అవగాహన కలిగించటం కోసం న్యాయ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి ప్రధాన సివిల్ జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్ మాట్లాడుతూ.. దేశ రక్షణ కోసం పాటుపడుతున్నటువంటి సైనికుల సైనికులు వారి కుటుంబాలు సంక్షేమం కోసం అనేక ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్నాయని వాటన్నింటిని వారికి అందించటం మన బాధ్యత అనే ఎవరైనా మాజీ సైనికులకు ప్రస్తుతం సైన్యంలో పనిచేస్తున్నటువంటి సైనికుల కుటుంబాలు ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నట్లయితే వారికి న్యాయపరమైన సహాయ సహకారాలు మండల న్యాయ సేవా కమిటీ అందిస్తుందని వాటిని వినియోగించుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వై.రమేష్ బాబు, మాజీ ప్రభుత్వ సహాయ న్యాయవాది జి.వెంకటేశ్వర్లు, మాజీ సైనికులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# మహాత్ముని ఆశయాలు సాధిస్తాం.




**-మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.**
**- గొల్లపూడిలో ఘనంగా గాంధీ గారి వర్ధంతి.**

**మైలవరం జనవరి 30: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**
మహాత్ముని జీవితం యావత్ ప్రపంచ మానవాళికి స్ఫూర్తి సందేశమని, మహాత్ముని ఆశయాలు సాధిస్తామని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, పేర్కొన్నారు.విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో శాసనసభ్యుని వారి కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీజీ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.
మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ .గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, మాట్లాడుతూ సత్యం, అహింసలనే ఆయుధాలుగా మలుచుకుని దేశానికి స్వాతంత్ర్యం సంపాదించిన మహనీయులు మహాత్మా గాంధీ అని కొనియాడారు. సత్యం, అహింసలే ఆయుధాలైన జాతిపిత మహాత్ముని జీవితం ఆదర్శమన్నారు.
సత్యాగ్రహంతో, సహాయ నిరాకరణతో, అహింసా మార్గంలో నడిచి భారతీయులకు బానిసత్వం నుంచి విముక్తి కలిగించారని అన్నారు. మహాత్ముడు కలలు కన్న గ్రామ స్వరాజ స్థాపనను సీఎం చంద్రబాబు . సాకారం చేస్తున్నారని పేర్కొన్నారు. స్థానిక ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సాగిన 'స్పిరిట్ ఆఫ్ యూనిటీ రన్' అఖండ జ్యోతి యాత్ర




**తూర్పుగోదావరి జిల్లా, సీతానగరం మండలం, జనవరి 30, జనసముద్రం న్యూస్ :**
దేశవ్యాప్తంగా పయనిస్తున్న శ్రీ సత్యసాయి 'స్పిరిట్ ఆఫ్ యూనిటీ రన్' అఖండ జ్యోతికి భక్తులు ఘనస్వాగతం పలికారు. గత రాత్రి స్థానిక సాయి మందిరానికి చేరుకున్న జ్యోతికి సాయి గాయత్రీ మంత్ర పఠనంతో ఆహ్వానం పలికి కొలువుదీర్చారు. వేకువజామున మందిరంలో సామూహిక ఓంకార, సుప్రభాత సేవలతో పాటు అష్టోత్తర పూజ, గోక్షీరాభిషేకం, భజన మరియు జ్యోతి ధ్యాన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులు ఆ అఖండ జ్యోతి నుండి దీపాలను వెలిగించుకుని తమ గృహాలకు తీసుకెళ్లారు. ఉదయం 9 గంటల నుండి నాగరత్న కాలనీ, రాజుపాలెం భజన మండలి మరియు ఇనగంటివారిపేట సమితి పరిధిలో పురవీధుల గుండా భజనలు, హారతులతో పాదయాత్ర వైభవంగా సాగింది. మధ్యాహ్నం 1 గంటకు భక్తులు సాయి గాయత్రి పఠిస్తూ అఖండ జ్యోతిని కొవ్వూరు జోన్‌కు పంపించారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత: NHAI ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. కృష్ణమూర్తి



**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, జనవరి 30, జనసముద్రం న్యూస్ :**
రోడ్డు భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో NHAI సహకారంతో "రహదారి భద్రత జీవన రక్ష" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని కోరారు. NHAI టీమ్ లీడర్ ఎ. శ్రీనివాసరావు మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం మరియు వేగ నియంత్రణ పాటించడం ద్వారా ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని సూచించారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. పి.ఎం.ఎం.ఎస్. శర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్ డా. ఎం. శ్రీనివాసరావు, విభాగాధిపతులు మరియు NHAI సిబ్బంది పాల్గొన్నారు.

# కుష్ఠు వ్యాధిపై అవగాహన: రోగులకు దాతల చేయూత



**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, జనవరి 30, జనసముద్రం న్యూస్ :**
జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం బొమ్మూరులోని శ్రీ వివేకానంద మహారోగి ఆరోగ్య కేంద్రంలోజాతీయకుష్ఠునివారణదినోత్సవం నిర్వహించారు.
జిల్లా కుష్ఠు నివారణ అధికారి డాక్టర్ ఎన్. వసుంధర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యాధిపై అవగాహన కల్పించడంతో పాటు రోగులకు దాతల సహకారంతో నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. వసుంధర మాట్లాడుతూ, కుష్ఠువ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే అంగవైకల్యాన్ని నివారించవచ్చని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో దీనికి ఉచిత వైద్యం అందుబాటులో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 50 మంది రోగులకు దుప్పట్లు, భోజనం, కంచాలు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పరమహంస, పుల్లారావు, డిపిఎంఓ నాగమల్లేశ్వర రావు, రీచ్ మీ ప్రాజెక్ట్ ప్రతినిధులు రంగనాథ్, రత్నకుమార్ మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కారంపూడి ఆర్యవైశ్యులు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, జనవరి 30;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మరియు ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీ విగ్రహానికి, పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలదండలు వేసి కొబ్బరికాయలు కొట్టి నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..**

మహాత్మా గాంధీ ఆశయాలను కొనియాడారు. సత్యం, అహింస సిద్ధాంతాలతో బ్రిటిష్ పాలన



నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన జాతిపిత అని గుజరాత్‌లోని పోర్‌బందర్‌లో జన్మించిన ఆయన, దక్షిణాఫ్రికాలో వర్ణవివక్షకు వ్యతిరేకంగా పోరాడి, భారత్‌కు తిరిగొచ్చాక సహాయ నిరాకరణ, సత్యాగ్రహం, ఉప్పు సత్యాగ్రహం (దండి యాత్ర) వంటి ఉద్యమాల ద్వారా ప్రజలను ఉత్తేజపరిచారు అని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎస్విఆర్ కృష్ణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు సముద్రాల పవన్ సాయి ఆర్యవైశ్యనాయకులుసురే ఆంజనేయులు, ఊటుకూరి రాము, కజ్జం హనుమంతరావు, ఆతుకూరి గోపి, గర్రె సుధాకర్,కొలిశెట్టి మల్లికార్జునరావు, కోటా బుచ్చయ్య, సురే నాగేశ్వరరావు కరాలపాటి సాయి, సిందిరి మని, చింత అనిల్, ఆర్యవైశ్య సంగం మరియు ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పురుషోత్తపట్నానికి బస్సులు నడపండి మహాప్రభో: విద్యార్థుల ఆవేదన

**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం, సీతానగరం మండలం,జనవరి 30,జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండలంలోని పురుషోత్తపట్నం నుండి రాజమహేంద్రవరం వెళ్లే ఆర్టీసీ బస్సులు గత రెండు వారాలుగా నిలిచిపోవడంతో స్థానికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు మరమ్మత్తుల కారణంగా బస్సులను నిలిపివేసినట్లు తెలుస్తోంది. ఇదే రోడ్డుపై పోలవరం పనులకు వెళ్లే భారీ వాహనాలు, స్కూల్ బస్సులు, పర్యాటక వాహనాలు యథేచ్ఛగా తిరుగుతున్నప్పటికీ, కేవలం ఆర్టీసీ బస్సులను నిలిపివేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫిబ్రవరి నుండి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోలేమనివిద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. రాకపోకలు సాగించేందుకు ప్రత్యామ్నాయం లేక నానా అవస్థలు పడుతున్నామని, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పురుషోత్తపట్నానికి బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని గ్రామస్తులు



మరియు విద్యార్థులు కోరుతున్నారు.

# వంకవారిగూడెం నుండి జీలుగుమిల్లి వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి పోలవరం శాసనసభ్యులు చిర్రి.బాలరాజు



**జనసముద్రం న్యూస్,కొయ్యలగూడెం మండల రిపోర్టర్, జనవరి 30,**

ఏలూరుజిల్లా,జీలుగుమిల్లిమండలం,వంకవారిగూడెం నుండి జీలుగుమిల్లి వరకు సుమారు రూ.1 కోటి 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డుపనులకు శుక్రవారం పోలవరం శాసనసభ్యులు చిర్రి.బాలరాజు శంకుస్థాపన చేశారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు మాట్లాడుతూ,**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రోడ్డు మౌలిక సదుపాయాలు ఎంతో కీలకమని, ఈ బీటీ రోడ్డు నిర్మాణం ద్వారా వంకవారిగూడెం నుంచి జీలుగుమిల్లి వరకు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కూటమిప్రభుత్వంచేపడుతున్నఅభివృద్ధికార్యక్రమాలు ప్రతి గ్రామానికి చేరేలా కృషి చేస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు, కూటమి నాయకులు తమ్మన సాంబశివరావు, దుర్గారావు, పసుపులేటి ప్రసాద్, స్థానిక సర్పంచ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్, జనవరి 30,**

ఏలూరు జిల్లాలో పేదల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పూర్తి భరోసా కల్పిస్తున్నామని పోలవరం ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు తెలిపారు , శుక్రవారం జీలుగుమిల్లి మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా,7 మంది లబ్ధిదారులకు సుమారు రూ.5 కోట్ల 92 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,**

పేద కుటుంబాలకు ఆరోగ్య సమస్యలు ఆర్థిక భారంగా మారకుండా ప్రభుత్వం నిరంతరం అండగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయ నిధులు అందేలా కృషి చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, కూటమి నాయకులు కోన కుమార్‌బాబు,రాయిసుబ్బారావు,తమ్మనసాంబశివరావు, బుడిపుట్టి చిరంజీవి, తమ్మన నాగేశ్వరావు, అలవాల గగిరెడ్డి, అక్కిసెట్టి విజయప్రసాద్, కోనేటి హనుమంతరావు, బొర్రా సురేష్, దుర్గారావు, పద్మారావు, ఉలవలు శివ, చామన శేఖర్, నారగాని నరేంద్ర, కక్కిరాల శ్రీను, కాగితాల సూర్యతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులకు బకాయిలు కొండంత చెల్లింపులు గోరంత రాష్ట్ర కార్యదర్శి దేవరపల్లి విద్యాసాగర్

**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు చెల్లింపులు బకాయిలు కొండంత -చెల్లింపులు గోరంత అని ఎస్టియురాష్ట్రకార్యదర్శిడీ విద్యాసాగర్ విమర్శించారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం

గన్నవరం మండల తాసిల్దార్ కార్యాలయంలో నిరసన జరిగింది. ఈ సందర్భంగా డీ విద్యాసాగర్ మాట్లాపుటు పిఆర్సి కమిటీ ఏర్పాటు , ఐఆర్ మంజూరు, బకాయిల చెల్లింపు ,సిపిఎస్ రద్దు తదితర మేనిఫెస్టో హామీల అమలు కోరుతూ ఎస్ టి యు గన్నవరం మండల శాఖ ఉపాధ్యాయులు మండల రెవెన్యూ అధికారికి శ్రీ శివయ్యకు మెమొరండం సమర్పించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి దేవరపల్లి విద్యాసాగర్ మాట్లాడుతూ 2024 జూన్ నాటికి గత ప్రభుత్వ హయాంలో దాదాపు 23 వేల కోట్ల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల బకాయిలను చెల్లించాల్సి ఉండగా ఈ ప్రభుత్వం కూడా అరాకురా చెల్లింపులు చేయడంతో ఆర్థిక బకాయిలు ప్రస్తుతం 34,000



కోట్లకు చేరడం జరిగింది .11వ పిఆర్సి బకాయిలు డి ఏ బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలు, పిఎఫ్ మెడికల్‌బిల్లులచెల్లింపులు,కొండలాపెరిగిపోతున్నాయి ..2024 జనవరి నుండి 4 విడుదల డిఏ మంజూరు చేయవలసి ఉండగా కేవలం ఒక్కడిఏ తో సరిపెట్టింది.పదవి విరమణ అనంతరం వచ్చే పెన్షన్ సౌలభ్యాలతో పిల్లల పెళ్లిళ్లు ,గృహ నిర్మాణం వంటి పనులు పెట్టుకున్న పెన్షనర్ల ఆశలు అడియాశలు చేస్తూ పెన్షన్ సౌలభ్యలు సకాలంలో చెల్లించటం లేదు. అలాగే గత 15 నెలలుగా గ్రాటిటీ చెల్లించడం లేదు ఈ ఎల్ ఎన్కామ్మెంట్ బిల్లులు రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నాయి. అన్నట్లు ఉంది..లి కావున తక్షణమే 12వ పిఆర్సి సంఘాన్ని ఏర్పాటు చేయాలని 30 శాతం మధ్యంతర భృతి మంజూరు చేయాలని సిపిఎస్ రద్దు అంశంపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని పదవి విరమణ చేసిన ఉద్యోగులకు పదవి వివరణ మరుసటి రోజునే పెన్షన్స్ చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .

కార్యక్రమంలోమండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం ఆనంద్ కుమార్ ఆర్ ఆనంద్ కుమార్ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి సిహెచ్ కృష్ణారావు జిల్లా కార్యదర్శి బొకినాల శ్రీధర్ జిల్లా కార్యవర్గ సభ్యులు మురళి శ్రీనివాస్ డి. సురేష్, డి. కోటేశ్వరమ్మ ,డి. జ్ఞానేషు , కే. కుమార్ బాబు,మహిళా కార్యదర్శిలు శ్రీమతి కే.సువార్తరాణి, శ్రీమతి పి. రమణదేవి, శ్రీమతి వివిఎస్ రాణి,టీ .ప్రిస్కిల్లా,ఉపాధ్యాయులువ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజు పి .ఏలియా వై నాగలక్ష్మి కే సుబ్బలక్ష్మి, కి .కనకదుర్గ, ఎన్ స్వప్న, ఎన్ .సలోమి డీ .జయప్రద వి .సునీత ,నాగరాణి కన్యాకుమారి ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# హిట్ అండ్ రన్ బాధితులకు తక్షణ పరిహారం అందించాలి: జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, జనవరి 30, జనసముద్రం న్యూస్ :**

హిట్ అండ్ రన్ ప్రమాద బాధితులకు సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం త్వరితగతిన పరిహారం అందజేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత అధికారులను ఆదేశించారు.

శుక్రవారం జిల్లా కోర్టు ఆవరణలో జరిగిన 'జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ' సమావేశంలో ఆమె మాట్లాడుతూ మోటారు వాహనాల చట్టం-1988, హిట్ అండ్ రన్ స్కీమ్-2022 నిబంధనల అమలుకు పోలీస్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని, మార్చి 14న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే క్రిమినల్, సివిల్, చెక్ బౌన్స్, రోడ్డు ప్రమాదాలు మరియు బ్యాంకు కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని సూచించారు.

ఈసమావేశంలోరాజమహేంద్రవరం, అమలాపురం, పెద్దాపురం తదితర ప్రాంతాల ఆర్‌డీఓలు, పోలీస్ మరియు రెవెన్యూ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన:టిడిపి శ్రేణులు






**మైలవరం, జనవరి :30 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి ),**

మైలవరం మండలం, మైలవరం లో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం నూజివీడు రోడ్డు లోగల మహాత్మాగాంధీ,పొట్టిశ్రీరాములవిగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈకార్యక్రమంలోతెలుగుదేశంపార్టీనాయకులుకార్యకర్తలు తెలుగు యువత అధ్యక్షులు లంక నితీష్. చిట్లూరి రంగారావు.చారు గుండ్లప్రసాద్.సంఖ్యలో పాల్గొన్నారు.

# జోగి రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు.

**మైలవరం జనవరి 30: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం ఇబ్రహీంపట్నం అక్రమ కేసులో అరెస్టై జైలు నుంచి విడుదలైన మాజీ మంత్రి జోగి రమేష్ ను ఇబ్రహీంపట్నం వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన తిరువూరు వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు తాళ్లూరి నవీన్ కుమార్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మామిడి కుటుంబరావు మండల వైయస్సార్సీపి రైతు సంఘం అధ్యక్షుడు బండి రవి ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి



నాయకులు మాయరి వెంకటరమణ ఇడుపులపాటి రాంబాబు కోటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జి.కొండూరు హిందూ స్మశాన వాటికలో జంగల్ కటింగ్





**మైలవరం జనవరి 30 :జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండల కేంద్రంలోని హిందూ స్మశాన వాటికలో దహన సంస్కారాలు చేయడానికి కుడా వీలు లేకుండా ఉండగా మైలవరం నియోజకవర్గ శాసనసభ్యుడు .వసంత వెంకట కృష్ణ ప్రసాద్ . సూచనలతో మైలవరం నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్ , జి.కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పజ్జురు వెంకటేశ్వరరావు (బుల్లి) గారి పర్యవేక్షణలో జంగిల్ క్లియరెన్స్ పనులు నేటి మధ్యాహ్నం నుచి ప్రారంభం అయ్యాయి

ఈ కార్యక్రమం లో పజ్జురు జగన్, యూనిట్ ఇంచార్జ్ బెజవాడ గణపతి రావు, బూత్ కన్వీనర్ పజ్జురు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన కంభంపాటి అనిల్

**జనసముద్రంన్యూస్, మాచర్ల,, జనవరి 30;**

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని మెయిన్ రోడ్ లో గల గాంధీజీ విగ్రహానికి మాచర్ల పట్టణ టీడీపీ నాయకులు కంభంపాటి అనిల్ పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



# 'స్వచ్ఛ రథం' నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, జనవరి 30, జనసముద్రం న్యూస్ :**

తూర్పు గోదావరి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఘన వ్యర్థాల నిర్వహణ కోసం "స్వచ్ఛ రథం" వాహనాలను నడిపేందుకు అర్హులైన వ్యక్తులు, సంస్థల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి వి. శాంతమణి తెలిపారు. బిక్కవోలు, గోకవరం, కోరుకొండ, సీతానగరం, చాగల్లు, దేవరపల్లి, గోపాలాపురం, నల్లజెర్ల, నిడదవోలు, పెరవలి, తాళ్లపుడి, ఉండ్రాజవరం మండలను ప్రతి మండలం ఒక యూనిట్‌గా పరిగణించడం జరుగుతుందని, ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజులలోపు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేయాలి. వ్యర్థాల సేకరణ లేదా స్క్రాప్ బిజినెస్‌లో 3 ఏళ్ల అనుభవం, ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలి. దరఖాస్తుతో పాటు రూ. 10 వేలు డిమాండ్ డ్రాఫ్ట్ సమర్పించాలి. మోడల్-1కు నెలకు రూ. 25 వేలు, మోడల్-2కు రూ. 21 వేలు వరకు గరిష్టంగా ప్రభుత్వం అందిస్తుంది. ఆసక్తి గలవారు ఆధార్, పాన్ కార్డు, వాహన పత్రాలు, అనుభవ ధృవీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు రాజమహేంద్రవరంలోని ఇూూ కార్యాలయ పరిపాలనాధికారిని 94410 95429 నంబర్‌లో సంప్రదించవచ్చునని తెలిపారు.


# గాంధీ స్ఫూర్తి తో ముందుకు సాగుదాము

**జనసముద్రం న్యూస్,జీవీఎంసీ గాంధీ పార్క్,విశాఖపట్నం,జనవరి30,**

జాతిపిత,, మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భముగా సర్వోదయ విశాఖ మండల సభ్యులు గాంధీ కి ఘనంగా నివాళులు అర్పించారు,, మహాత్మా గాంధీ స్ఫూర్తితో తమంత ముందుకు సాగుతాం అని తమ యొక్క నివాళి సందేశంలో పేర్కొన్నరు,,మహాత్మా గాంధీ ఆచార్య




వినోభబావే లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ్ ల పోరాట స్ఫూర్తితో తాము మరిన్ని కార్యక్రమాలు చేస్తామని అధ్యక్షులు డాక్టర్ వేమాలి త్రినాథ్ చెప్పారు,, ఈ కార్యక్రమంలో సర్వోదయ మండల సభ్యులు గిరిధర్,రాజు,శ్యామల రావు,పద్మ,ధనలక్ష్మీ,,మరియు మహేంద్ర తదితరులు పాల్గొన్నారు,,



# నేత్రపర్వంగా శివ కల్యాణం.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 30 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన క్షేత్ర పాలకునిగా విరాజిల్లుతోన్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో శివదేవుని కల్యాణ మహోత్సవం శుక్రవారం నేత్రపర్వంగా జరిగింది.ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని వైభవంగా నిర్వహించిన ఈ వేడుకలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ముందుగా అర్చకులు ఆలయ ముఖమండపంలో ఏర్పాటు చేసిన వేదికపై గంగా, పార్వతి సమేత శివయ్య కల్యాణమూర్తులను ఉంచి అర్చకులు పుష్పలంకారాలు చేశారు. శుభ ముహూర్త సమయంలో నూతన వధూవరుల శిరస్సులపై జీలకర్ర బెల్లం ధరింపచేసి మాంగల్య ధారణ, తలంబ్రాలు, మేళ తాళాలు,మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి కల్యాణాన్ని అత్యంత వైభవోపేతంగా జరిపారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## గాంధీజీకి ఘన నివాళులు



**మార్కాపురం, జనవరి 30 (జనసముద్రం న్యూస్)**

78వ జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి, షహీద్ దినోత్సవం సందర్భంగా మార్కాపురం జిల్లా మార్కాపురం పట్టణంలోని గాంధీ పార్కులో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాల వల్లే నేడు దేశ ప్రజలు స్వేచ్ఛతో జీవిస్తున్నారని అన్నారు. గాంధీజీ అహింసా సిద్ధాంతాలు, శాంతి మార్గం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.

శుక్రవారం గాంధీజీతో పాటు దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులందరినీ స్మరించుకునే జాతీయ స్మరణ దినమని తెలిపారు. ఉదయం 11 గంటలకు రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులు అర్పించినట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, ఉమ్మడి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షేక్ రెహనాబాను, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ మన్సూర్, షేక్ ఇమ్రాన్, షేక్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం



**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం, జనవరి 30, జనసముద్రం న్యూస్ :**

రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్‌కు మధురపూడి విమానాశ్రయం వద్ద ఘన స్వాగతం లభించింది. కాకినాడలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవానికి విచ్చేసిన సందర్భంగా రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్, రూడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో కూటమి నేతలు, కార్యకర్తలు ఆయనకు పూలమాలలతో ఘనంగా ఆహ్వానం పలికారు. అలాగే రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జ్యోతుల నవీన్, గోరంట్ల రవి కిరణ్ తదితరులు కలిసి మంత్రి లోకేష్ కు స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, రాష్ట్ర అభివృద్ధి, విద్యా వ్యవస్థలో మార్పులు మరియు యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా మంత్రి లోకేష్ నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## ఉడుంవారిపల్లెలో ప్రజలు, కార్యకర్తలు, నాయకులతో మమేకమైన శ్రీకాంత్ రెడ్డి





**రామాపురం జనసముద్రం న్యూస్ జనవరి 30**

రామాపురంమండలంసరస్వతిపల్లెగ్రామంఉడుంవారిపల్లె లో శుక్రవారం వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయంగా మమేకమయ్యారు.ప్రతి ఒక్కరినీ పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా పార్టీ బలోపేతంపై కార్యకర్తలు, నాయకులుతో ఆయన చర్చించారు.

**వలీమా వేడుకల్లో పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి**

అనంతరం ఉడుంవారిపల్లెలో జరిగిన వైఎస్ఆర్ సిపి కార్యకర్త సలాం కుమారుడైన మస్తాన్ వలీమా వేడుకల్లో శ్రీకాంత్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపి నూతన వధూవరులను ఆశీర్వదించారు.




## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రాత పుస్తకాలు, జామెంట్రీ బాక్సులు పంపిణీ.

**జనసముద్రం న్యూస్ జనవరి 30**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల.**

ద్వారకాతిరుమల మండలం రామసింగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొగతడకల శ్రీనివాసరావు సతీమణి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్, మాజీ జడ్పిటిసి మొగతడకల లక్ష్మీ రమణి ఆధ్వర్యంలో 9వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు రాత పుస్తకాలు, జామెంట్రీ బాక్సులు శుక్రవారం పంపిణీ చేశారు. అంతేకాకుండా 10 వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి వారు ఇంటర్మీడియట్, ఇంజనీరింగ్, మెడిసిన్ ఏదైనా ఎంతవరకు చదువుకుంటే అంతవరకు చదువు పూర్తయ్యేదాకా అయ్యే ఖర్చు మొత్తం లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లక్ష్మీ రమణి చెల్లిస్తామని భరోసా ఇచ్చారు.



లక్ష్మీ రమణి మాట్లాడుతూ..
విద్యార్థులు చదువుకునే సమయంలో ఒత్తిడికి లోను కాకుండా ఉండాలని, దానికోసం ప్రతిరోజు కొంత సమయం వెచ్చించి వ్యాయామం చేయాలని, ఆహారం, నడక, సరైన టైం కి నిద్రపోవడం, మంచి పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతులుగా ఉంటామన్నారు.

ఈ మధ్య పిల్లలు సెల్ ఫోన్ వాడకం ఎక్కువ అవుతుందని,దానివల్లమానసికంగాదెబ్బతింటున్నారన్నారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ..యువత ఈ వయసులో మంచి ఆరోగ్యంగా ఉండి కష్టపడి చదువుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆలూరి వెంకటరత్నం, ఉపాధ్యాయులు, కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, మాజీ ఏఎంసి బైక్ చైర్మన్ ముమ్మడి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం.

## ఎస్సీ బాలురు హాస్టల్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మద్దిపాటి.

**జనసముద్రం న్యూస్**
**ఏలూరు జిల్లా జనవరి 30 ద్వారకాతిరుమల.**

రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ఎన్డీఏ పాలన కొనసాగిస్తున్నారని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు అన్నారు. శుక్రవారం నల్లజర్ల గ్రామంలో రూ.25 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన ఎస్సీ బాలురు హాస్టల్ భవనాన్ని కూటమి పార్టీల నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...**

ఎన్నో సంవత్సరాలుగా తల్లిదండ్రులు లేని బాలురు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ హాస్టల్‌లో నివసిస్తున్నారని అధికారంలోకి వచ్చిన వెంటనే హాస్టల్ భవన నిర్మాణానికి చర్యలు ప్రారంభించామని రూ.25 లక్షల వ్యయంతో నూతన భవనాన్ని నిర్మించి





పిల్లలకు మెరుగైన వసతులు కల్పించామన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే అభివృద్ధి శకం మొదలైందని ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామీణ, పట్టణ ప్రాంతాలుఅభివృద్ధిపథంలో దూసుకుపోతున్నాయని, ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. అలాగే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో విద్యారంగం సరికొత్త ఆవిష్కరణల దిశగా అడుగులు వేస్తోందన్నారు.

ఈకార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ, ఆధ్వర్యంలో పిల్లలకు నైతిక విలువల పై అవగాహన కార్యక్రమం





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 30**

లక్కిరెడ్డిపల్లిమండలంలోనిచౌటపల్లిలోనిఏ.పీ.మోడల్ స్కూల్ నందు నైతిక విలువల పై పిల్లలకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం మండల అధ్యక్షుడు టి ఉమాపతి రెడ్డి అధ్యక్షతన జరిగినది. అధ్యక్షుడు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో విద్యను అభ్యసించాలని, అకుంఠిత దీక్ష ,పట్టుదలతో, విజయాలను సాధించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని తెలియజేశారు.

అలాగే ఉపాధ్యక్షుడు కె. పకీరయ్య మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యార్థులు ప్రతిరోజు హాజరు కావాలనే తెలియజేశారు.

విద్యార్థులుచెడువ్యసనాలకు(దూమపానం,మద్యపానం మరియు గంజాయి) దూరంగా ఉండాలి అని తెలియజేశారు.

ఆ తర్వాత మార్కుల ఆధారంగా ప్రథమ ద్వితీయ తృతీయ మరియుపేదవిద్యార్థికి నగదు బహుమతులు మరియుసర్టిఫికెట్మరియు అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో చైర్మన్ బాలసుబ్రమణ్యం, అధ్యక్షులు టి.ఉమాపతి రెడ్డి, ఉపాధ్యక్షులు కే పకీరయ్య, సెక్రటరీ ఏ. శివయ్య మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## సివిల్ రైట్స్ డే కార్యక్రమం మాచర్ల తాసిల్దార్ బి .కిరణ్ కుమార్

## నీటి తీరువాకు అవగాహన సదస్సును గురించిన మాచర్ల తాసిల్దార్ బి కిరణ్ కుమార్

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జనవరి 30.**

మాచర్ల మండలం కంభంపాడు గ్రామంలో శుక్రవారం నాడు తాసిల్దార్ మాచర్ల అధ్యక్షతన ఎస్సీ కాలనీ నందు సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రతినెల 30 వ తారీఖున జరగటం ద్వారా వారి యొక్క హక్కులు, ప్రభుత్వ పథకాలు వాటి గురించి వివరించారు. అనంతరం కంభంపాడు సచివాలయంలో నీది తీరువాకు సంబంధించిన సంబంధించిన అంశాలను గురించి గ్రామ ప్రజలకు అవగాహన సమావేశం నిర్వహించారు. నీటిని సమర్థవంతమైన వినియోగం, సంరక్షణ మరియు సంబంధిత పథకాల



సచివాలయంలో మాట్లాడుతున్న ఎమ్మార్వో



సివిల్ రైట్స్ గురించి వివరిస్తున్న ఎమ్మార్వో

గురించి స్పష్టమైన అవగాహన కలిగించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామ ప్రజల నుండి సూచనలు అభిప్రాయాలు సేకరించడం జరిగింది.

## తాడేపల్లిగూడెం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం.

## గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పించిన వడ్డి రఘురామ్ నాయుడు.







**తాడేపల్లిగూడెం (జన సముద్రం న్యూస్ ప్రతినిధి):**

పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణం సవిత్రుపేటలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతిపిత, మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ వర్ధంతి సందర్భంగా నిర్వహించే 'అమరవీరుల సంస్మరణ దినం' సందర్భంగా దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన వీరులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ నాయుడు మాట్లాడుతూ అహింసను ఆయుధంగా, సత్యాన్ని మార్గంగా చేసుకొని భారతదేశానికి స్వాతంత్ర్యాన్నిఅందించినమహానీయుడుమహాత్మాగాంధీ అని కొనియాడారు. భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి, అహింస మార్గం భారతీయులకే కాదు యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. వారి జీవితం మనకు ధైర్యం, సహనం, మానవత్వం నేర్పిన అమూల్యమైన పాఠమని, గాంధీ ఆదర్శాలను మన జీవితాల్లో ఆచరించడమే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గొర్రెల శ్రీనివాస్, వైసీపీ నాయకులు మాకరాజు సతీష్, పట్నాల గణపతి, బూడి ప్రసాద్, గుండుమోగుల బలుసులు రావు, తానేటి అజయ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరం నియోజక వర్గ అభివృద్ధియే ధ్యేయం: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ





**గన్నవరం,జనసముద్రం ప్రతినిధి సురేష్**

గన్నవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో P4 పథకంలో భాగంగా HCL ఫౌండేషన్ మరియు వాసవ్య మహిళా మండలి సంయుక్త ఆధ్వర్యంలో మూడు నెలల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కుట్టు మిషన్లు మరియు స్కిల్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,**

మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఈ శిక్షణ మరియు కుట్టు మిషన్ల పంపిణీ ఎంతో దోహదపడుతుందన్నారు. సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఎజూ ఫౌండేషన్ , వాసవ్య మహిళా మండలి సంస్థలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో HCL CSR నిధులను గన్నవరానికి కాకుండా ఇతర నియోజకవర్గాలకు మళ్లించారని ఆరోపించారు. స్థానిక నిధులను ఇక్కడి అభివృద్ధికి వాడుకోవడంలో అప్పటి ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారని మండిపడ్డారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలో 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఎమ్మెల్యే స్వయంగా అర్జీలను స్వీకరించారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ప్రజా దర్బార్ అనంతరం అన్ని శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఎమ్మెల్యే పర్యటనల్లో సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

పేదలకు ఇళ్ల పట్టాల విషయంలో ఉన్న సాంకేతిక మరియుఇతరసమస్యలనుత్వరితగతినపరిష్కరించాలని సూచించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రాజకీయాలు కేవలం ఎన్నికల సమయం వరకే పరిమితం కావాలని ఆ తర్వాత పార్టీలకు అతీతంగా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు.

# కడపరాయచోటి రహదారి విస్తరణకు కేంద్రానికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి వినతి

**రాయచోటి జనసముద్రం న్యూస్ జనవరి 30**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , రాష్ట్రంలోని కీలక రహదారి అభివృద్ధి పనులకు తక్షణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ అధికారులతో న్యూ ఢిల్లీలోని ట్రాన్స్పోర్ట్ భవన్ లో భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా కడపరాయచోటి చీఎ40 నాలుగు వరసల (4లఅవం) రహదారిని అభివృద్ధి చేయాలని, 202627 వార్షిక ప్రణాళిక కింద అనుమతి ఇవ్వాలని మంత్రి కోరారు.

అదేవిధంగా త్వరితగతిన గువ్వల చెరువు 950 మీటర్ల టన్నెల్ ప్రాజెక్టులకు కేంద్ర ఆమోదం కోరారు. ప్రజల భద్రత, సౌకర్యవంతమైన ప్రయాణమే లక్ష్యంగా ఈ ప్రతిపాదనలు కోరినట్లు మంత్రి తెలిపారు.



తిరుపతి ఇంటర్ మోడల్ బస్ టెర్మినల్ సహా కీలక రవాణా ప్రాజెక్టులపై చర్చలు

న్యూఢిల్లీలోని ట్రాన్స్పోర్ట్ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కేంద్ర రవాణా శాఖకు చెందిన ఉన్నత అధికారులతో సమావేశమయ్యారు.

ఈ సమావేశంలో రూ.500 కోట్ల అంచనా వ్యయంతో తిరుపతిలో అభివృద్ధి చేయనున్న ఇంటర్ మోడల్ బస్ టెర్మినల్ ప్రాజెక్టు పురోగతిపై విస్తృతంగా చర్చించారు.

ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటికే పాక్షికంగా అనుమతి మంజూరైన విషయం, డిజైన్ పోటీ డి పి ఆర్‌తయారీ కోసం 26 సంస్థలు పాల్గొన్న విషయం, ప్రస్తుతం ప్రతిపాదనలు పరిశీలన దశలో ఉన్నట్లు అధికారులు మంత్రికి వివరించారు.

అదేవిధంగా, డిజైన్ షార్ట్‌లిస్టింగ్, రవాణా శాఖ మంత్రి సమక్షంలో ప్రెజెంటేషన్లు పూర్తయిన అనంతరం, స్టేక్‌హోల్డర్ల సమావేశం నిర్వహించాల్సి ఉన్నట్లు సమావేశంలో ప్రస్తావించారు.

రాష్ట్ర రవాణా మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి , ఈ ప్రాజెక్టును వేగవంతం చేసి తిరుపతి నగరానికి ఆధునిక రవాణా సదుపాయాలు అందుబాటులోకి తేవాలని

# చౌడవరం భాస్కర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ప్రత్యేక అనదానం







**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ జనవరి 30**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం చెట్టుగుంట పంచాయతీ మారావారిపల్లె గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు సౌడవరం భాస్కర్ రెడ్డి జ్ఞాపకార్థం వారి శ్రీమతి ధర్మపత్ని తిరుపతి పట్టణం నివాసులు చౌడవరం లక్ష్మీనరసమ్మ, ఓబులవారిపల్లి మండలం పెద్ద ఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు 30.01.2026 న ప్రత్యేక అన్నదానం జరిపించి గొప్ప మానవత్వం చాటుకున్నారు కీర్తిశేషులు సౌడవరం భాస్కర్ రెడ్డి ఏ లోకంలో ఉన్న పేదల మనసులలో ఎప్పుడు కొలువై ఉన్నారని జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమంలో ఆకలి తీర్చుకుంటున్న ప్రతి ఒక్కరు పేరుపేరునా చౌడవరం భాస్కర్ రెడ్డి వారికి ప్రత్యేక నివాళులు తెలిపారు వారి ధర్మపత్ని శ్రీమతి సౌడవరం లక్ష్మీనరసింహ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కొత్త చట్టాన్ని రద్దు చేయాలి, పాత చట్టాన్ని పునరుద్ధరణ చేయాలి - సిపిఎం

**గన్నవరం,జనసముద్రం ప్రతినిధి సురేష్**

గన్నవరం మండల కేంద్రం లో హరిజనవాడ లో శుక్రవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పాత చట్టం కొనసాగించాలి అని, పేరును మార్చి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన చట్టాన్ని రద్దు చేయాలి అని సిపిఎం గన్నవరం మండల కమిటీ ఆధ్వర్యం లో గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.


ఈ కార్యక్రమం లో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం 100 రోజులు పనిని 125 రోజులకు పెంచుతున్నామని, రామ్ జీ అనే పేరుతో నూతన చట్టాన్ని ప్రవేశ పెట్టి ఉపాధి కార్మికుల ను మభ్యపెట్టాలని చూస్తోంది అని నూతన చట్టం వల్ల



ఉన్న ఉపాధి ని హరించే కుట్రలో బాగమే ఈ పేరు మార్పని, దీని ద్వారా గాంధీ ని మరో సారి హత్య చేయడం తో పాటు గ్రామీణ పేద ప్రజల హక్కులను హరించి వేస్తున్నారు అని అన్నారు. అందుకే గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహాలు వద్ద గాంధీ సాక్షిగా నూతన చట్టాన్ని రద్దు చేసి, పాత చట్టాన్ని పునరుద్ధరణ చేయాలని, 100 రోజులు పనిని 200 రోజులకు పెంచాలి అని, రోజు కూలి రూ 600/-లు గా నిర్ణయించి అమలు చేయాలని ప్రతిజ్ఞ చేయాలని, ప్రతిజ్ఞ కు అనుగుణంగా పాత చట్టాన్ని పునరుద్ధరణ చేసే వరకు అందరు ఐక్యంగా పోరాటం చేయాలి అని పిలుపు నిచ్చారు.

సిపిఎంమండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు కార్మికుల తో ప్రతిజ్ఞ చేయించారు. ఈవ కార్యక్రమం లో పార్టీ మండల నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, సూరగాని సాంబశివరావు, బుద్ధవరం సర్పంచ్ బడుగు బాలమ్మ, తెంపల్లి మాజీ సర్పంచ్ గొంగటి వీర్రాజు,మిరప నాగేశ్వరావు, షేక్ బాబావలీ పాల్గొనగా మండలం లోని ముస్తాబాద, చనుపల్లివారిగూడెం,సూరంపల్లి తదితర గ్రామాలలో సిపిఎం గ్రామ కమిటీ ల ఆధ్వర్యంలో ఈ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.

# శ్రీ వారి నిత్యాన్నదానానికి విరాళాలు



**జనసముద్రం న్యూస్ జనవరి 30**
**ఏలూరు జిల్లా, ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి నలుగురు భక్తులు శుక్రవారం 4,00,000/-రూపాయలు విరాళంగా అందజేశారు .అందులో భాగంగా అమలాపురానికి చెందిన సరిదే సత్యపల్లం రాజు రూ. 1,00,000/- మరొక దంపతులు విజయవాడకు చెందిన మద్దాల భాస్కర్ రావు రూ. 1,00,000/- మరొక దంపతులు విజయవాడకు చెందిన మద్దెల నాగ వెంకట రేవంత్ కుమార్ రూ.1,00,000/- మరొక దంపతులు విజయవాడకు చెందిన హిమబిందు కార్తీక్ రూ.1,00,000/- ఆలయ కార్యాలయం లో జమ చేశారు . దాతలకు దేవస్థానం అధికారులు ఆలయ విరాళం బాండ్లను అందజేసి దాత కుటుంబాలకు స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు.

# కుష్టు వ్యాధి అంటువ్యాధి కాదు: ఆర్కే ఫౌండేషన్ అధ్యక్షులు బందేల కిరణ్ రాజ్

**గన్నవరం (కేసరపల్లి): జనసముద్రం ప్రతినిధి సురేష్**

ప్రపంచ కుష్టు వ్యాధి దినోత్సవం సందర్భంగా గన్నవరం నియోజకవర్గం కేసరపల్లిలోని జీసస్ గ్రేస్ లెప్రసీ కాలనీలో ఆర్కే ఫౌండేషన్ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విభిన్న ప్రతిభవంతుల విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి సమక్షంలో కుష్టు వ్యాధిగ్రస్తుల మధ్య కేక్ కట్ చేసి, వారికి పండ్లు, స్వీట్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.

ప్రేమ, కరుణతో చూడాలి: బందేల కిరణ్ రాజ్

ఈ సందర్భంగా వైఎస్ఆర్సీపీ దివ్యాంగుల విభాగం మాజీ రాష్ట్ర అధ్యక్షులు బందెల కిరణ్ రాజ్ మాట్లాడుతూ.. లెప్రసీ అనేది అంటువ్యాధి కాదని స్పష్టం చేశారు. వ్యాధిగ్రస్తుల పట్ల సమాజం వివక్ష చూపకుండా ప్రేమ, కరుణతో మెలగాలని కోరారు. 1954లో ఫ్రెంచ్ పాత్రికేయుడు రౌల్ పోలేరో ఈ దినోత్సవాన్ని ప్రారంభించారని, వ్యాధిగ్రస్తుల సామాజిక పునరావాసం గురించి అవగాహన కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో వీరికి ఇంటి వద్దకే పెన్షన్ అందించారని గుర్తు చేస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ దినోత్సవాన్ని అధికారికంగా



నిర్వహించకపోవడంపై విచారం వ్యక్తం చేశారు.

సేవా మార్గమే లక్ష్యం: ఎలిజబెత్ రాణి, రమా కిరణ్ రాజ్ జెడ్పీటీసీ సభ్యురాలు ఎలిజబెత్ రాణి మాట్లాడుతూ.. గాంధీ మహాత్ముని వర్ధంతి నాడు ఈ దినోత్సవాన్ని నిర్వహించడం ద్వారా గాంధేయ మార్గంలో సేవను అందించడమే లక్ష్యమని తెలిపారు. ఆర్కే ఫౌండేషన్ చైర్ పర్సన్ రమా కిరణ్ రాజ్ మాట్లాడుతూ.. మదర్ థెరిస్సా ఆశయాలతో దివ్యాంగులకు, హిజ్రాలకు, పేదలకు తమ సంస్థ నిరంతరం అండగా ఉంటుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ పెద్దలు అల్లాడి రాజశేఖర్, మెరుము జ్యోతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలపై ఫిబ్రవరి 12న జరిగే సమ్మెను జయప్రదం చేయండి సిఐటీయు మండల కార్యదర్శి భైరం దయానంద్.

**దామరచర్ల మండలం.జనవరి 30.(జనసముద్రం న్యూస్):**



కార్మికుల సమస్యలపై ఫిబ్రవరి 12న మండల కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమానికి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటీయు మండల కార్యదర్శి దయానంద్ పిలుపునిచ్చారు,మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామపంచాయతీ భవన నిర్మాణ కార్మికులను కలిసి వారి సమస్యలను విశ్లేషించి మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాలని చూడటం సబబు కాదని ఆలా చేస్తే కార్మికుల పొట్ట కొట్టినట్లే అవుతుందని పునరాలోచన చేసి కార్మికులను ఆదుకోవాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం మండల కమిటీ సభ్యులు రాజయ్య,మల్లమ్మ మరియు కార్మికులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ పశు వైద్యశాలలో మందుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలి.

**- తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు ధీరావత్ శ్రీను నాయక్ డిమాండ్..**

**- మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు.**



**మిర్యాలగూడ పట్టణం.జనవరి 30.(జనసముద్రం న్యూస్):**

మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా పశు వైద్యశాలలో ప్రభుత్వ అందించె మందులు దుర్వినియోగం అవుతున్నాయని ఇందుకు బాధ్యులైన అధికారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు ధీరావత్ శ్రీను నాయక్ డిమాండ్ చేశారు,ఈ మేరకు మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు లేఖను అందజేశారు,ఇట్టి సందర్భంగా ధీరావత్ శ్రీను నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పశువుల సంరక్షణ కోసం ఉచితంగా సరఫరా చేస్తున్న మందులను ఆసుపత్రి వైద్యులు సకాలంలో పంపిణీ చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రైవేట్ మందుల షాపుల కోసమేనా అన్నట్లుగా ఉందని ప్రైవేట్ మెడికల్ షాపుల నుంచి వచ్చే కమీషన్ల కోసం ఆశపడి ప్రభుత్వ మందులను రైతులకు అందకుండా చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు,చెత్తకుప్పలో విలువైన మందులను పడేస్తున్న దృశ్యాలు ఆసుపత్రి ఆవరణలో కనిపిస్తున్నాయని ఆసుపత్రికి వచ్చిన మందులను కావాలనే రైతులకు అందించకుండా నిల్వ ఉంచి అవి గడువు ముగిసే వరకు వేచి చూసి ఆపై చెత్తకుప్పలో పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,ఇది ప్రభుత్వ సొత్తును వృధా చేయడమేనని మండిపడ్డారు,ఈ ఘటన పై వెంటనే విచారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరుపేద రైతుల పశువులకు అందాల్సిన ఉచిత వైద్యం అందకుండా చేస్తున్న ప్రభుత్వ పశువుల అధికారుల తీరుపై తక్షణమే ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని విధుల్లో నిర్లక్ష్యం వహించి మందుల దుర్వినియోగానికి పాల్పడిన వారిపై శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన మహాత్మా గాంధీ వర్ధంతి



**జనసముద్రంన్యూస్,మాచర్ల టౌన్, పల్నాడు జిల్లా, జనవరి 30;**

వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం సమీపంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి క్లబ్ అధ్యక్షులు చుండూరు సత్యనారాయణ, లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ రంగా చెన్నకేశవరావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ రీజియన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు మాట్లాడుతూ.. సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అందించిన మహనీయులు జాతిపిత మహాత్మాగాంధీ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలోప్రధాన కార్యదర్శి బచ్చు రాజ్ కుమార్, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు తిరువీధుల వెంకట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram